# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 135 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజీలు : 8, వెల రూ. 5, గురువారం - 29 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న

జనం రిపోర్టర్

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఏపీలో కూటమి సర్కారుపై వైఎస్ షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు



కూటమి సర్కారుకి కనీసం సూది గుచ్చినట్టయినా లేదని ఆరోపించారు.

వైద్యారోగ్య శాఖ ఇంకా నిద్ర మత్తు వీడలేదని వ్యంగ్యాస్త్రాలు

గత సర్కారును తిడుతూ ఐదేళ్లు కాలయాపన చేసేస్తారా?.

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి విమర్శలు గుప్పించారు. రాష్ట్రాన్ని విష జ్వరాలు మిగతా..2లో

## తెలంగాణలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు

బంగాళాఖాతంలో గురువారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని

రాష్ట్రంలో ఆగస్టు 30 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు

భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది.



తెలంగాణ రాష్ట్రంలో ఒకటి రెండు రోజులుగా కాస్త విరామం ఇచ్చిన వర్షాలు.. మరోసారి దంచికొట్టనున్నాయి. ఈ మేరకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. తూర్పు-మధ్య పరిసర ఉత్తర బంగాళాఖాతంలో గురువారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్? వాతావరణ కేంద్రం ప్రకటించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఆగస్టు 30 నుంచి మిగతా..2లో

## భారత్‌లో తగ్గిన కాలుష్యం..



- 2022లో కాలుష్య రేణువుల స్థాయి 19.3శాతం తగ్గినట్టు తాజా నివేదిక
- 2021తో పోలిస్తే 2022లో భారత్‌లో పీఎం2.5 స్థాయిలు క్యుబిక్ మీటరుకు 9మైక్రోగ్రాములు
- 3.6ఏళ్ల ఆయుష్షును కోల్పోయే ప్రమాదం ఉందని తాజా నివేదిక వెల్లడించింది. మిగతా..2లో

# పోలవరంపై కేంద్రం గుడ్ న్యూస్

- పోలవరం పూర్తి చేసేలా కేంద్ర కెబినెట్ షెడ్యూల్
- తొలి డీపీఆర్ ప్రకారం మొత్తం 25,760 కోట్లలో
- ఇప్పటివరకు విడుదల చేసింది రూ.15,146 కోట్లని చంద్రబాబు తెలిపారు.
- రాష్ట్రానికి భరోసా నిచ్చేలా కేంద్రం పోలవరం ప్రాజెక్టుకు సాయం
- పోలవరం ప్రాజెక్టుకు మాజీ సీఎం అంజయ్య ఎప్పుడో పునాది వేశారని చంద్రబాబు గుర్తుచేశారు.




2026-27 మార్చి నెల లోపు పోలవరం పూర్తి చేసేలా కేంద్ర కేబినెట్ షెడ్యూల్ ప్రకటించడాన్ని సీఎం చంద్రబాబు స్వాగతించారు. తొలి డీపీఆర్ ప్రకారం మొత్తం 25,760 కోట్లలో ఇప్పటివరకు విడుదల చేసింది రూ.15,146 కోట్లని చంద్రబాబు తెలిపారు. భూసేకరణ, పునరావాస ప్యాకేజీకి రూ.1,597 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. మిగిలిన 12,157 కోట్లు ఇవ్వడానికి కేంద్ర కేబినెట్ అనుమతించిందని చంద్రబాబు తెలిపారు. 2024-25 కు 6వేల కోట్లు, 2025-26 కు 6,157 కోట్లు ఇచ్చేలా కేంద్రం షెడ్యూల్ ఇవ్వడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయం నిరాశా నిస్పృహల్లో ఉన్న రాష్ట్రానికి భరోసా నిచ్చేలా కేంద్రం పోలవరం ప్రాజెక్టుకు సాయంతో పాటు రెండు పారిశ్రామిక కారిడార్లను ప్రకటించిందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిపై ప్రదాని మోడీతో పాటు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో పాటు జలవనరులశాఖ డైరెక్టర్ సీఆర్ పాటిల్ కు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. మిగతా..2లో

## 30న పల్నాడులో వనమహోత్సవ కార్యక్రమం.. పవన్-బాబు హాజరు



అమరావతి : ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా రానున్న వనమహోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు సంయుక్తంగా పాల్గొననున్నారు. ఈ నెల 30న పల్నాడు జిల్లా కేంద్ర ప్రాంతమైన కాకానిలోని జేఎన్‌టీయూ కలాలాల ప్రాంగణంలో వేడుకలు నిర్వహించనున్నారు. ఇరువురు నేతలు బహిరంగ సభకు సిద్ధమవుతున్న తరుణంలో వారి పర్యటనకు ఎలాంటి అవాంతరాలు లేకుండా ఏర్పాట్లు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. హెలిప్యాడ్, సభా వేదిక వద్ద సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, పోలీసు సూపరింటెండెంట్ శ్రీనివాసరావు మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా అటవీ అధికారి రామచంద్రరావు, ఆర్డీఓ సరోజ, తహసీల్దార్ వేణుగోపాల్ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా వారి భాగస్వామ్యంతో పాలనకు గట్టి పునాది వేయడానికి.. కూటమిని బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## గుజరాత్‌ను ముంచెత్తిన భారీ వరదలు..




- రాష్ట్రంలో కుండపోత వర్షం కురవడంతో పలు జిల్లాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు
- భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్నాయి.
- మునుపెన్నడూ లేనంతగా రాష్ట్రాన్ని వరదలు అతలాకుతలం చేశాయి.
- రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వరుసగా నాలుగో రోజు కూడా వర్షాలు మిగతా..2లో

## 'ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన' పథకానికి నేటితో పదేళ్లు



ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సమ్మిళిత అభివృద్ధికి

"సమ్మిళిత ఆర్థికాభివృద్ధిని పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి..

జన్‌ధన్ పథకం ప్రధాన లక్ష్యం.

ఢిల్లీ: దేశ ప్రజల సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన' పథకానికి నేటితో పదేళ్లు పూర్తయింది. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సమ్మిళిత అభివృద్ధికి తోడ్పేందుకు రూపొందించిన ఎన్నో ఆర్థిక పథకాల్లో ఇదీ ఒకటి. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్' (ట్విటర్)

# పార్టీలో ఉండలేమంటూ రాజీనామా

## అయోమయంలో వైసీపీ శ్రేణులు..!





అమరావతి : తనకు సంఖ్యా బలం లేకపోయినా ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ పట్టుపడుతున్న జగన్.. తన సొంత పార్టీ నాయకులను కాపాడుకోవడంలో మాత్రం విఫలమవుతున్నారా అంటే.. ప్రస్తుత పరిస్థితులు, పరిణామాలు అవుననే సమాధానం ఇస్తున్నాయి.

- తన సొంత పార్టీ నాయకులను కాపాడుకోవడంలో మాత్రం విఫలమవుతున్నారా
- పార్టీలో ఉండలేమంటూ రాజీనామా చేసి వెళ్లిపోతున్నారు.
- తాను ఎంతగానో నమ్మిన నేతలు సైతం జగన్ వ్యవహారశైలి నచ్చక
- ఇష్టారాజ్యంగా వ్యవహరించడం జగన్‌కు ప్రస్తుతం తలనొప్పిగా మారినట్లు తెలుస్తోంది.
- విశాఖపట్టణంలో భారీ సంఖ్యలో కార్పొరేటర్లు వైసీపీకి గుడ్‌బై

# పోలవరం నిధుల విడుదలకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్..

- కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.
- పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.
- పోలవరం మొదటి దశ నిర్మాణానికి అవసరమైన రూ. 12,500 కోట్ల




అమరావతి : ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అందులో భాగంగా.. పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేసేందుకు కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది.

## హైదరాబాద్లో భారీగా గంజాయి,




హైదరాబాద్ : అత్తాపూర్ మొగల్ కా నాలా, ధూల్పేట్ ప్రాంతంలో రూ. 46 లక్షల విలువ చేసే హాషీష్ అయిల్, గంజాయిని పట్టుకున్నట్లు ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ జాయిట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. ఎక్సైజ్ భవన్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఏపీలోని కడపకు చెందిన సాధిక్ వలీ, రంపచోడ వరానికి చెందిన హరికుమార్, సత్యనారాయణ అనే ముగ్గురు హైదారాబాద్కు 4.2కిలోల హాషీష్ అయిల్ను సరఫరా చేస్తుండగా ఉండగా మొగల్కా నాలా వద్ద పట్టుకున్నామని పేర్కొన్నారు. వారిని విచారిస్తున్న క్రమంలో రాజమండ్రిలో మరింతగా గంజాయి ఉన్నట్లు ఇచ్చిన సమాచారం మేరకు ప్రత్యేకంగా ఓ బృందాన్ని పంపించి అక్కడి నుంచి 70.15 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. హాషిష్, గంజాయి విలువ రూ. 46 లక్షల మేర ఉంటుందని అంచనా వేశారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# హైడ్రాపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన




హైదరాబాద్: హైదరాబాద్ మహానగరంలో హైడ్రా కూల్చివేతలపై రాజకీయ ప్రకంపనలు రేగుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఎప్పటికీ వెనక్కి తగ్గదని ఫుల్ క్లారిటీ ఇచ్చారు. తన మొదటి ప్రాధాన్యత చెరువులను కాపాడటమేనని, పార్టీలతో సంబంధం లేదని చెప్పారు. హైడ్రా తన పని తాను చేసుకుంటూ పోతుందని ఆయన స్పష్టం చేశారు. " ఓల్డ్ సిటీ కాదు ఏ సిటీ అయినా వెనక్కి తగ్గేది లేదు" అని హెచ్చరించారు. "హైడ్రా హైదరాబాద్‌కు మాత్రమే ఇప్పటివరకు పరిమితం. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, చెరువులు నాళాలపై కూల్చివేతలకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. నిబంధనలు పాటించని భవనాలను కూల్చివేస్తాం. తొలి కూల్చవేత మొదలుపెట్టిందే కాంగ్రెస్ నేత పల్లం రాజు నుంచి. కేటీఆర్ ఫామ్ హౌస్‌కి అనుమతి సర్పంచి నుంచి తీసుకున్నాం అని అంటున్నారు. సర్పంచ్ ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వరు. ప్రజా ప్రయోజనాల కోసమే కూల్చివేతలు జరుగుతున్నాయి. గత పదేళ్లలో చెరువులను, నాలాలను కబ్జా చేసి కట్టినందుకు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి కేసీఆర్ సస్పెండ్ చేయాలి" అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మిగతా..2లో

హైడ్రా కూల్చివేతలపై రాజకీయ ప్రకంపనలు రేగుతున్న వేళ హైడ్రా ఎప్పటికీ వెనక్కి తగ్గదని ఫుల్ క్లారిటీ ఇచ్చారు. " ఓల్డ్ సిటీ కాదు ఏ సిటీ అయినా వెనక్కి తగ్గేది లేదు" "హైడ్రా హైదరాబాద్‌కు మాత్రమే ఇప్పటివరకు పరిమితం.

# దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు నిరసనలు



- ట్రూడో విధానాలు తమ కలల్ని కల్లలు చేస్తున్నాయని విద్యార్థుల ఆవేదన
- 70 వేల మందికి పైగా వివిధ దేశాలకు చెందిన గ్రాడ్యుయేట్ విద్యార్థులు
- నిరసనల్లో భారతీయ విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారని స్థానిక మీడియా నివేదికలు

ఒట్టావా : కెనడా ప్రధాని ట్రూడో తెచ్చిన కొత్త విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు మంగళవారం నిరసన చేపట్టారు. ట్రూడో విధానాలు తమ కలల్ని కల్లలు చేస్తున్నాయని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో నేతృత్వంలోని ప్రభుత్వం ఇమ్మిగ్రేషన్ విధానాలలో మార్పులు తెచ్చింది. స్టూడెంట్స్ స్టడీ పర్మిట్‌లను పరిమితం చేయడం, స్వదేశీ యువతకే ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటివి ఈ విధానాల్లో ప్రధానంగా ఉన్నాయి. కొత్తగా తెచ్చిన ఈ విధానాల వల్ల 70 వేల మందికి పైగా వివిధ దేశాలకు చెందిన గ్రాడ్యుయేట్ విద్యార్థులు కెనడాని వీడి వెళ్లాల్సి ఉంటుంది. వారు ఆ దేశం నుంచి బహిష్కరణకు గురయ్యే అవకాశం ఉంది. ఈ విధానాల వల్ల తమ భవిష్యత్తు ఏమవుతుందోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. కాగా, గత మంగళవారం కెనడా ప్రధాని ట్రూడో కొత్త విధానాలకు సంబంధించి మిగతా..2లో

# పోలవరంపై కేంద్రం గుడ్ న్యూస్

మొదటి పేజి తరువాయి

పోలవరం ప్రాజెక్టుకు మాజీ సీఎం అంజయ్య ఎప్పుడో పునాది వేశారని చంద్రబాబు గుర్తుచేశారు. కాటన్ హయాంలోనే ఈ ప్రాజెక్టు చేపట్టాల్సి ఉన్నా అప్పట్లో బ్రిటన్ పార్లమెంట్ ఒప్పుకోకపోవడం వల్ల ముందుకు సాగలేదన్నారు. మాజీ సీఎం వైఎస్ హయాంలో కాంట్రాక్టర్లను మార్చి 2009 వరకూ వారిని పనిచేయకుండా అడ్డుపడ్డారని చంద్రబాబు ఆరోపించారు. అప్పట్లో కాలువల్లో మట్టి మాత్రమే చేశారన్నారు. మధ్యలో రోశయ్య కూడా ఏమీ చేయలేదని, ఆ తర్వాత కిరణ్ కుమార్ రెడ్డి సీఎం అయ్యాక టెండర్లు పిలిచారన్నారు. రాష్ట్ర విభజన తర్వాత కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా దీన్ని గుర్తించిందన్నారు. ఏడు మండలాల కోసం తాను పోరాటం చేసి సాధించానన్నారు. ఆ తర్వాత పోలవరం ప్రాజెక్టును పరుగులు తీయించామన్నారు. ఆ తర్వాత వచ్చిన జగన్.. రివర్స్ టెండరింగ్ పేరుతో కాంట్రాక్టర్ ను మార్చి ప్రాజెక్టును అనాథగా మార్చారన్నారు. రెండేళ్ల పాటు ప్రాజెక్టును అస్సలు పట్టించుకోకుండా వదిలేశారన్నారు. 2021 నాటికి ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉండగా.. వైసీపీ ప్రభుత్వ చర్యలతో కాఫర్ డ్యామ్ డిస్టబ్ చేసి గ్యాప్ 1 కొట్టుకుపోయేలా చేశారన్నారు. దీంతో చరిత్రలో ఎప్పుడూ రానంత నష్టం జరిగిందన్నారు. దీంతో వైసీపీ సర్కార్ కట్టిన గైడ్ బండ్ కూడా కుంగిపోయిందన్నారు. కేంద్రం 8 వేల కోట్లిస్తే 4 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి మిగతా డబ్బులు మళ్లించుకున్నారని ఆరోపించారు. పోలవరం అథారిటీ కాంట్రాక్టర్ మార్చవద్దని చెప్పినా వినిపించుకోలేదన్నారు. దీని ఫలితాల్ని ఇప్పటికీ అనుభవిస్తున్నట్లు తెలిపారు.

# 'ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన' పథకానికి నేటితో పదేళ్లు

మొదటి పేజి తరువాయి

వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం విజయవంతం చేసిన లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. "సమ్మిళిత ఆర్థికాభివృద్ధిని పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి.. ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవాన్ని అందించడంలో ఈ పథకం అత్యంత ముఖ్యమైంది. ఇది దేశ ప్రజల గౌరవం, సాధికారత, దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి బాటలో నడిపేందుకు ఎంతో ఉపయోగపడింది" అని ప్రత్యేక పోస్టులో ప్రధాని పేర్కొన్నారు.దేశంలో ప్రతి కుటుంబానికి కనీసం ఒక్క బ్యాంకు ఖాతా అయినా ఉండేటట్లు చూడటం జన్‌ధన్ పథకం ప్రధాన లక్ష్యం. "మీలో చాలా మంది ముఖ్యంగా యువత.. ఈ పథకం ఎందుకు అంత ముఖ్యమైందని ఆలోచిస్తారు..? ప్రస్తుత పరిస్థితుల్లో అన్నింటే ముఖ్యంగా ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండడం ఎంతో ముఖ్యం. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వరకు దాదాపు ఎన్నో సామాన్య కుటుంబాలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేవు. దీని వల్ల సామాన్యుల సొత్తు చోరీ గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండేవి. ఆర్థిక భద్రత లేకపోవడంతో ప్రజల ఆశలు కలలుగా మిగిలేవి" అని అన్నారు.

16 రోజులైనా సీబీఐ ఏం చేస్తోంది?: వైద్యురాలి హత్యాచార ఘటనపై దీదీ ఫైర్

"జన్‌ధన్ యోజన ప్రారంభించినప్పుడు.. దాని చుట్టూ ఉండే సమస్యలు, సందేహాలు నాకు ఇంకా గుర్తున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం సాధ్యమవుతుందా..? అనే ప్రశ్నలు ఎదురయ్యాయి. కానీ, ఈ ప్రయత్నం మంచి మార్పుకు దారి తీస్తుందని నమ్మాను. 53 కోట్ల మందికి పైగా ప్రజలు బ్యాంకు ఖాతాలను కలిగి ఉన్నారు. ఇది ఊహించని పరిణామం. ప్రస్తుతం ఈ ఖాతాల్లో డిపాజిట్ల బ్యాలెన్సు రూ. 2. 3 లక్షల కోట్లు. వీటిలో 65 శాతానికి పైగా గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల వారు ఉండడం విశేషం. అంతేకాకుండా ఈ పథకం ద్వారా మహిళా సాధికారతను సాధించాం. దాదాపు 30 కోట్ల మందికి పైగా మహిళలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురాగలిగాం" అని ప్రధాని పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు నిరసనలు

మొదటి పేజి తరువాయి

సోషల్‌మీడియా పోస్టులో పేర్కొన్నారు. 'గత కొన్ని సంవత్సరాల్లో లేబర్ మార్కెట్‌లో మార్పులొచ్చాయి. మా ప్రభుత్వం ఇప్పుడు కెనడియన్ కార్మికులు, యువతపై దృష్టి సారించనుంది. మేము కెనడాలో తక్కువ వేతనాలు, తాత్కాలిక విదేశీ కార్మికుల సంఖ్యను తగ్గిస్తున్నాము. విదేశీ కార్మికులకు బదులుగా కెనడా కార్మికులు, యువత మా వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టే సమయం ఆసన్నమైంది' అని ట్రూడో ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, ట్రూడో తెచ్చిన కొత్త నిబంధనలను అక్కడున్న భారతీయ విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకించారు. నిరసనల్లో భారతీయ విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారని స్థానిక మీడియా నివేదికలు పేర్కొన్నాయి. మెరుగైన జీవితం కోసం తాము కలలు కంటూ ఇక్కడికి వచ్చామని, అయితే ప్రభుత్వం తెచ్చిన కొత్త రూల్స్ తమ ప్రణాళికలనన్నీ చిన్నాభిన్నం చేశాయని నిరసనకారులు తెలిపారు. గ్రాడ్యుయేట్ల వర్క్ పర్మిట్‌లు ఈ సంవత్సరం చివరిలో ముగియడంతో వారిని ఆ దేశం నుంచి బహిష్కరించే ప్రమాదం ఉందని స్థానిక మీడియా నివేదించింది. తమ చదువులు పూర్తయిన తర్వాత అక్కడే శాశ్వత నివాసం కోసం దరఖాస్తు చేసుకోవాలని యోచిస్తున్నట్లు నిరసనకారులు తెలిపారు. ప్రభుత్వం కొత్త ప్రకటన తమకు భారీ నష్టాన్ని మిగిల్చిందని, తమ కలలు కల్లలయ్యాయని విద్యార్థులు ఆరోపించారు. నిరసనల్లో పాల్గొన్న ఓ విద్యార్థి మెహక్‌దీప్ సింగ్ మాట్లాడుతూ.. 'నేను కెనడాలో ఆరేళ్లుగా ఉంటున్నాను. ఇక్కడే చదువుకున్నాను. పనిచేశాను. పన్నులు చెల్లించాను. ఇన్నేళ్లుగా ప్రభుత్వం మమ్మల్ని ఉపయోగించుకుంది. కానీ ఇప్పుడు దేశం నుంచి వెళ్లగొట్టే విధానాలను తీసుకొచ్చింది. నేను కెనడాకి రావడానికి నా కుటుంబం ఎంతో ఖర్చు చేసింది. ఇంతవరకు నాకు ఇక్కడ శాశ్వత నివాసం లేదు. ఇప్పుడు నా వర్క్ గడువు ముగియనుండడంతో నేను మళ్లీ ఇంటికే వెళ్లాలి' అని ఆవేదన చెందాడు.

# ఏపీలో కూటమి సర్కారుపై వైఎస్ షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

రాష్ట్రాన్ని వణికిస్తుంటే.. కూటమి సర్కారుకి కనీసం సూది గుచ్చినట్టయినా లేదని ఆరోపించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యాతో రాష్ట్రం జ్వరాంధ్రప్రదేశ్‌గా మారితే.. వైద్యారోగ్య శాఖ ఇంకా నిద్ర మత్తు వీడలేదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "పల్లెలు మంచం పట్టాయి. బాధితులతో ఆసుపత్రులు నిండిపోయాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురు రోగులకు చికిత్స అందిస్తున్న దీన దుస్థితి ఉంది. ఓపీ ఫుల్..వైద్యం నిల్.. అన్నట్లు ఉంది రాష్ట్రంలో సర్కారు వైద్యం పరిస్థితి. నియంత్రణకు చర్యలు మాత్రం లేవు. గత సర్కారును తిడుతూ ఐదేళ్లు కాలయాపన చేసేస్తారా?. జ్వరాలను అరికట్టడంపై ఇంతవరకు కార్యాచరణ లేకపోవడం ఈ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ పరిస్థితిని తలపిస్తోంది. విషజ్వరాల కాటుకు ప్రజలు బలి కాకముందే కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించాలి" అని షర్మిల అన్నారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటీలో జ్వరాల తీవ్రత తక్కువేనని, విద్యార్థుల తల్లిదండ్రులు కంగారు పడవద్దని జిల్లా వైద్యశాఖ అధికారులు ప్రకటించారు. గత నాలుగు రోజులుగా సీజనల్ జ్వరాలతో బాధపడుతున్న కొందరు విద్యార్థులను పరీక్షించి మందులు అందించినట్టు వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను ట్రిపుల్ ఐటీ అధికారులు ఖండించారు.

# తెలంగాణలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు

మొదటి పేజి తరువాయి

వచ్చే నెల 2వ తేదీ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆగస్టు 30 నుంచి అతి నుంచి అత్యంత భారీ వర్షాలు తెలంగాణ జిల్లాల్లోని పెద్దపల్లి, జయశంకర్? భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కురిసే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్?, ఖమ్మం, మహబూబాబాద్?, వరంగల్?, హనుమకొండ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడతాయని తెలిపింది. ఆగస్టు 31 నుంచి కరీంనగర్?, పెద్దపల్లి, జయశంకర్? భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్?, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. 1వ తేదీన భారీ నుంచి ఆదిలాబాద్?, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్?, నిజామాబాద్?, జగిత్యాల జిల్లాల్లో అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్? వాతావరణ కేంద్రం పేర్కొంది. మరోవైపు, బుధవారంనాడు హైదరాబాద్? నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. జీడిమెట్ల, షాపూర్? నగర్? ప్రాంతాల్లో వర్షం పడింది. దీంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడ్డారు. ఉదయం నుంచి కాస్త ఎండగా ఉన్నప్పటికీ.. ఆ తర్వాత వాతావరణం చల్లగా మారిపోయి.. పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది.

# మహిళలపై తీవ్ర నేరాలను నాగరిక సమాజం అనుమతించదు : ద్రౌపది ముర్ము



కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో ట్రైనీ వైద్యురాలి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా దుమారం రేపింది. ఈ హేయమైన ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కోల్‌కతా ఘటనపై దేశం దిగ్భ్రాంతికి లోనయిందని, ఈ ఘటన గురించి వినగానే తాను కంపించిపోయానని అన్నారు. మహిళలపై ఈ తరహా నేరాలు పెరిగిపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. విద్యార్థినులు, డాక్టర్లు, పౌరులు కోల్‌కతాలో నిరసనలు కొనసాగుతుండగానే మహిళలపై నేరాలు పెరుగుతుండటం ఆందోళనకరమని చెప్పారు. చిన్నారులు సైతం బాధితుల్లో ఉండటం దిగ్భ్రాంతికరమని అన్నారు. కూతుళ్లు, అక్కాచెల్లెళ్లపై ఇలాంటి వేధింపులు జరగడం ఏ నాగరిక సమాజం అనుమతించబోదని ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. కోల్‌కతా ఘటనపై దేశ ప్రజలతో పాటు తాను కూడా ఆగ్రహానికి లోనయ్యానని ప్రకటనలో పేర్కొన్నారు. భయం నుంచి స్వేచ్ఛగా జీవితాల్లో మన ఆడపడుచులు ఎదిగేందుకు మనం ప్రతినబూనాలని పిలుపు ఇచ్చారు. వచ్చే ఏడాది వచ్చే రక్షాబంధన్ నాటికి అమాయక పిల్లల ప్రశ్నలకు మనం దీటైన జవాబు ఇచ్చి వారికి బాసటగా నిలుద్దామని అన్నారు. ఇక జరిగిందేదో జరిగిపోయిందని మనం ఐక్యంగా మహిళల భద్రతకు పాటుపడదామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు పిలుపు ఇచ్చారు.

# గుజరాత్‌ను ముంచెత్తిన భారీ వరదలు..

మొదటి పేజి తరువాయి

గుజరాత్‌ను భారీ వరదలు ముంచెత్తాయి. రాష్ట్రంలో కుండపోత వర్షం కురవడంతో పలు జిల్లాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మునుపెన్నడూ లేనంతగా రాష్ట్రాన్ని వరదలు అతలాకుతలం చేశాయి. పలు ప్రాంతాల్లో ఇళ్లలు కొట్టుకుపోయాయి. లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రంగంలోకి దిగిన సహాయ బృందాలు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్రమత్తం అయింది. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్.. అధికారులతో సమీక్ష నిర్వహించారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు.




### వరదలో క్రికెటర్ జడేజా భార్య..

ఇక బీజేపీకి చెందిన జామ్‌నగర్ నార్త్ ఎమ్మెల్యే, క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా గుజరాత్‌లోని వరద ప్రభావిత ప్రాంతంలో నడుము లోతు నీటిలో నిలబడి సహాయ చర్యలను పర్యవేక్షించారు. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అంతేకాకుండా వరద ప్రాంతంలో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్‌ను ఆమె సమీక్షించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామాలు అంధకారంలోకి వెళ్లిపోయాయి. వడోదరలో వరదల కారణంగా కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయం ఏర్పడింది.

### ఖర్గే.. రాహుల్ డిమాండ్..

గుజరాత్‌లో రెండ్రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా ఇప్పటి వరకు 16 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 8,500 మందిని వరద ప్రభావిత ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వరుసగా నాలుగో రోజు కూడా వర్షాలు కురుస్తున్నాయి. ఇక వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు. వరద పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌కు ఫోన్ చేసి వర్షాలు, వరదలపై ఆరా తీశారు. సహాయక మరియు సహాయక చర్యల వివరాలను తెలుసుకున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎక్స్ వేదిక ద్వారా తెలియజేశారు. ప్రజల రక్షణ గురించి.. పశువుల సంరక్షణ గురించి వాకబు చేశారని పేర్కొన్నారు. గుజరాత్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. నిరంతరం గుజరాత్ గురించి మోదీ పర్యవేక్షిస్తున్నారని చెప్పుకొచ్చారు.

### ఐఎండీ రెడ్ అలర్ట్

ఇదిలా ఉంటే రాబోయే రోజుల్లో మరిన్ని వర్షాలు కురుస్తాయని కేంద్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వివిధ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

# పోలవరం నిధుల విడుదలకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్..

మొదటి పేజి తరువాయి

పెండింగ్ లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేసేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పోలవరం మొదటి దశ నిర్మాణానికి అవసరమైన రూ. 12,500 కోట్ల ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా.. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం సహా పనుల వేగం పెంచేందుకు తొలిదశ ప్యాకేజీ నిధులు ప్రకటించింది. ప్రస్తుత పనులు చేపడుతోన్న కాంట్రాక్టు సంస్థతోనే పనులు కొనసాగించేందుకు అంగీకారం తెలిపింది.

### విమానంలో బాయ్ ఫ్రెండ్ కి ప్రపోజ్ చేసిన యువతి.. వీడియో వైరల్

మరోవైపు.. పోలవరం నిధుల విడుదలపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలో రెండు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీల ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు పెండింగ్ నిధులకు సంబంధించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. చంద్రబాబు పోలవరం ప్రాజెక్టుపై దృష్టి పెట్టడం వల్లనే సాధ్యమైందని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే ఇది సాధ్యమైందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల విషయంలో ఏపీకి కేంద్రం ఎంతో సహకరిస్తోందన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర సహకరిస్తోందని.. కేంద్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

### అల్లు అర్జున్ కు, మా పార్టీకి ఎలాంటి శత్రుత్వం లేదు!

ఇదిలా ఉంటే.. పోలవరం పెండింగ్ నిధులకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు పలుమార్లు కేంద్ర మంత్రులని కలిసి విజ్ఞప్తి చేశారు. దీంతో ప్రధాన మంత్రి కార్యాయం ఆదేశాల మేరకు ఆర్థికశాఖ పోలవరం నిధుల విషయాన్ని మంత్రిమండలి ముందు




ఉంచింది. ఈ క్రమంలో.. కేంద్ర మంత్రి వర్గం ఆమోదించడంతో నిధులు విడుదల కానున్నాయి. మరోవైపు.. ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఏపీకి రూ.15 వేల కోట్లను కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే.

# భారత్‌లో తగ్గిన కాలుష్యం..

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ: దేశంలో పలుచోట్ల ఇటీవల కాలుష్య తీవ్రత తగ్గినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2022లో కాలుష్య రేణువుల స్థాయి 19.3శాతం తగ్గినట్టు తాజా నివేదిక పేర్కొంది. తద్వారా దేశ పౌరుల సగటు ఆయుర్దాయం ఏడాది పెరిగినట్లు అంచనా వేసింది. అయితే, కొన్ని రాష్ట్రాల్లో కాలుష్యం తగ్గినా.. అనేక ప్రాంతాల్లో వీటి కాలుష్య ముప్పు అధికంగానే ఉందని తెలిపింది. కాలుష్య తీవ్రతకు సంబంధించి 'ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్-2024'ను యూనివర్సిటీ ఆఫ్ షికాగోలోని ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ రూపొందించింది. 2021తో పోలిస్తే 2022లో భారత్‌లో పీఎం2.5 స్థాయిలు క్యుబిక్ మీటరుకు 9మైక్రోగ్రాములు తక్కువగా ఉన్నట్లు గుర్తించింది. పశ్చిమ బెంగాల్, ఝార?ండ్‌లోని పలు జిల్లాల్లో కాలుష్య స్థాయిలు గణనీయంగా క్షీణించినట్లు పేర్కొంది. కాలుష్యం తగ్గినా.. భారత్‌లోని 42శాతం పౌరులు గాలి నాణ్యతా ప్రమాణాల కంటే ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోనే నివసిస్తున్నారని తాజా నివేదిక వెల్లడించింది.

### 3.6 ఏళ్ల ఆయుష్షు కోల్పోయే ప్రమాదం..

భారత్‌తోపాటు దక్షిణాసియా ప్రాంతాల్లో కాలుష్య స్థాయిలు తగ్గడానికి అక్కడ అనుకూల వాతావరణంతో పాటు ఉష్ణ విలోమాల సంఖ్య తగ్గడమే కారణమని పేర్కొంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ



ప్రమాణాల ప్రకారం కాలుష్య సూక్ష్మరేణువుల స్థాయి క్యుబిక్ మీటరుకు 5మైక్రోగ్రాముల వరకు మాత్రమే ఉండాలి. ఒకవేళ దీన్ని చేరుకోవడంలో భారత్ విఫలమైతే మాతం 3.6ఏళ్ల ఆయుష్షును కోల్పోయే ప్రమాదం ఉందని తాజా నివేదిక వెల్లడించింది. డబ్ల్యూహెచ్‌వో ప్రమాణాలను చేరుకుంటే మాత్రం దేశ రాజధాని ఢిల్లీ వాసుల సగటు ఆయుర్దాయం7.8ఏళ్లు పెరుగుతుందని తెలిపింది. దేశంలో అనేకచోట్ల కాలుష్య స్థాయిలు ప్రమాదకర స్థాయిలో ఉన్నప్పటికీ.. వాటిని తగ్గించేందుకు భారత్ వినూత్న విధానాలను అనుసరిస్తోందని ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు వెల్లడించారు. 2019లో గుజరాత్‌లో చేపట్టిన చర్యలతో సూరత్‌లో 20-30శాతం కాలుష్యాన్ని తగ్గించినట్లు చెప్పారు. ఇదే విధానాలను ఇతర రాష్ట్రాలు, నగరాల్లో అమలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, తద్వారా గాలి నాణ్యతను పెంచడం సాధ్యమేనని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నివాసప్రాంతాల్లో కాలుష్య ఉద్గారాలను తగ్గించేందుకు ప్రధాన్‌మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని తాజా నివేదిక ప్రశంసించింది.

# పార్టీలో ఉండలేమంటూ రాజీనామా

మొదటి పేజి తరువాయి

కౌన్సిలర్లు, కార్పొరేటర్ల నుంచి మొదలుపెట్టి ఎంపీల వరకు జగన్‌కు హ్యాండిస్తున్నారు. పార్టీలో ఉండలేమంటూ రాజీనామా చేసి వెళ్లిపోతున్నారు. కొందరు ఇతర పార్టీల వైపు చూస్తుంటే.. మరికొందరు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. వైసీపీ నుంచి వలసలు ఉంటాయని ఊహించినా.. ఈ స్థాయిలో ఉంటాయని వైసీపీ నేతలు సైతం ఊహించి ఉండకపోవచ్చు. తాను ఎంతగానో నమ్మిన నేతలు సైతం జగన్ వ్యవహారశైలి నచ్చక పార్టీ నుంచి బయటకు వచ్చేస్తున్నారు. వైసీపీలో ఉంటే రాజకీయ భవిష్యత్తు ఉండకపోవచ్చనే ఆలోచనతోనే ఆ పార్టీని వీడుతున్నారనే చర్చ జరుగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం జగన్‌కు ప్రస్తుతం తలనొప్పిగా మారినట్లు తెలుస్తోంది. ఎవరి మాట వినకపోవడం, ఎమ్మెల్యేలు, ఎంపీలకు తగిన గౌరవం ఇవ్వకపోవడం, నియోజకవర్గ సమస్యలను పట్టించుకోకపోవడంతో జగన్ వైఖరి నచ్చక ఎక్కువమంది నాయకులు పార్టీకి దూరమవుతున్నారట.

### మోపిదేవి బాటలో మరో ఎంపీ..ఎవరతను

విశాఖపట్టణంలో భారీ సంఖ్యలో కార్పొరేటర్లు వైసీపీకి గుడ్‌బై చెప్పి.. టీడీపీ, జనసేనలో చేరిపోయారు. తాజాగా ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో వైసీపీ 40 మందికి పైగా కార్పొరేటర్లతో పటిష్టంగా ఉన్నా మేయర్ కొందరు కార్పొరేటర్లతో కలిసి టీడీపీ గూటికి చేరారు. త్వరలో మరికొంతమంది టీడీపీ, జనసేనలో చేరనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. తాజాగా జగన్‌కు నమ్మినబంటుగా ఉండే రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ సైతం వైసీపీకి రాజీనామా ప్రకటించారు. త్వరలోనే ఆయన టీడీపీ కండువా కప్పుకోనున్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత సైతం జగన్‌కు గుడ్‌బై చెప్పారు. పార్టీలో ఇన్ని పరిణామాలు జరుగుతున్నా జగన్ మాత్రం నోరు విప్పడంలేదు. వలసలపై వైసీపీ హైకమాండ్ అసలు స్పందించడం లేదు. టీడీపీ, జనసేన గ్రీన్ సిగ్నల్ ఇస్తే చేరేందుకు వందల సంఖ్యలో వైసీపీ నాయకులు సిద్ధంగా ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. రానున్న రోజుల్లో మరింతమంది సీనియర్ నేతలు వైసీపీని వీడనున్నట్లు తెలుస్తోంది.

### కొందరు పోలీసుల తీరులో మార్పు రాలేదు..

### వలసల నివారణలో..

సీనియర్ నేతలు పార్టీని వీడుతుంటే జగన్మోహన్ రెడ్డి వలసలను నియంత్రించే ప్రయత్నం చేయనట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల తర్వాత తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఇతర పార్టీల్లోకి నాయకులు వలస వెళ్లడం ప్రారంభించారు. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు సైతం కాంగ్రెస్‌లో చేరారు. వెంటనే అప్రమత్తమైన కేసీఆర్, కేటీఆర్ తాత్కాలికంగా వలసలను నియంత్రించే ప్రయత్నం చేశారు. దీంతో కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ నేతల చేరికలు భారీగా ఉంటాయని ఊహించగా.. ప్రస్తుతం అనుకున్న స్థాయిలో లేవనే చర్చ నడుస్తోంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పార్టీని సీనియర్లు వదిలిపెడుతుంటే జగన్ వారితో మాట్లాడి.. వారించే ప్రయత్నం కూడా చేయడం లేదట. రానున్న రోజుల్లో ఏ స్థాయిలో వలసలు ఉంటాయి.. వైసీపీ తన పార్టీని ఎలా కాపాడుకుంటుందనేది తెలియాలంటే మరికొంత సమయం వేచి చూడాల్సిందే.

# హైడ్రాపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

కవిత బెయిల్‌పై స్పందన

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభించడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కేవలం ఐదు నెలల్లో కవితకు బెయిల్ ఎలా వచ్చిందని సందేహం వ్యక్తం చేశారు. మనీష్ సిసోడియాకు బెయిల్ రావడానికి 15 నెలలు సమయం పట్టిందని, సీఎం కేజ్రీవాల్‌కు ఇప్పటికీ బెయిల్ రాలేదని ఆయన ప్రస్తావించారు. కవితకు ఇంత త్వరగా బెయిల్ రావడానికి బీజేపీ మద్దతు ఉందని అనుకుంటున్నట్టు రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ కోసం బీఆర్ఎస్ పని చేసిందని, 8 సీట్లలో బీజేపీ గెలవడానికి హరీష్ రావు పనిచేశారని విమర్శించారు. బీజేపీ - బీఆర్ఎస్ ఒప్పందం ప్రకారమే కవితకు బెయిల్ వచ్చిందని అన్నారు.

### సుప్రీంకోర్ట్, ఎన్జీటీ మార్గదర్శకాలు పాటిస్తున్నాం: రేవంత్ రెడ్డి

అక్రమ కట్టడాలపై ప్రజా కోర్టులోనే తేల్చుకుందామని రేవంత్ రెడ్డి అన్నారు. "నా కుటుంబ సభ్యులకు చెందిన అక్రమ కట్టడాలు ఉంటే ఆధారాలు తీసుకుని రావాలి. నేను కేటీఆర్ ఫామ్ హౌస్ అక్రమ కట్టడం అని ఆధారాలతో అక్కడికి వెళ్లాను. కేటీఆర్‌కి దమ్ముంటే నా కుటుంబ సభ్యులు లేదా నావి అక్రమ కట్టడాలు ఉంటే ఆధారాలతో రావాలి. 111 జీవోపై సుప్రీంకోర్టు, ఎన్జీటీ మార్గదర్శకాలను పాటిస్తున్నాం. చెరువులు, కుంటలలో కొన్ని భవనాలు కట్టుకోవడానికి సుప్రీంకోర్టు మినహాయింపు ఇచ్చింది. సెక్రటేరియెట్, జీహెచ్ఎంసీ లాంటి భవనాలరగ సుప్రీంకోర్టు అనుమతి ఉంది. రాయదుర్గంలో కూల్చివేత సరైనదే. ఆ భూమి ప్రభుత్వ భూమి" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### కేటీఆర్ కొడంగల్‌కు వెళ్తానంటే స్వాగతిస్తా...

మాజీ మంత్రి కేటీఆర్ కొడంగల్‌కు వెళ్తానంటే స్వాగతిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. " కేటీఆర్ కొడంగల్‌కు వెళ్లి అక్కడ రైతులతో మాట్లాడాలి. కేటీఆర్‌ను వాళ్ల తండ్రి కేసీఆర్ నమ్మడు. కర్ణాటకలో వాల్మీకి స్కామ్‌తో మాకు సంబంధం లేదు. తెలంగాణ ఖాతాలు ఉన్నంత మాత్రాన మాకు సంబంధం ఉంటుందా?. వాల్మీకి స్కామ్‌లో బీఆర్ఎస్ నేతలకే లింకులు ఉండొచ్చు. డ్రగ్స్ కోసం కొంతమంది బీఆర్ఎస్ నేతలు బెంగుళూరు వెళ్లడం అందరికీ తెలిసిందే" అని సీఎం అన్నారు.

### కేసీఆర్‌కు, నాకూ పోలిక ఏంటి?

నేను రేవంత్ రెడ్డినని, తనకు, కేసీఆర్‌కు పోలిక ఏంటి సీఎం అన్నారు. " నేను కొడంగల్, కోస్గి, కొండారెడ్డి పల్లికి మాత్రమే హెడ్‌ను కాదు. రాష్ట్రానికి హెడ్‌ను నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని. కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడు. ఆయన బయటకు రావాలి ప్రజల కోసం పోరాటం చేయాలి. కేసీఆర్‌కు ప్రతిపక్ష నాయకుడు హోదాలో జీతాలు ఇస్తున్నాం. జీతం తీసుకుంటున్నందుకు ప్రజల్లో తిరగాలి. ప్రభుత్వ వ్యవస్థలను వాడుకుంటున్న ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ పనిచేయకపోతే ఎలా?" అని సీఎం పేర్కొన్నారు. రుణమాఫీపై ధర్నాలు చేసేది బీఆర్ఎస్ కార్యకర్తలేనని, బీఆర్ఎస్ ధర్నాల్లో రైతులు లేరని, వాళ్ల పార్టీ కార్యకర్తలే ఉన్నారని విమర్శించారు. "హరీష్ రావు, కేటీఆర్ రాష్ట్రంలోని అన్ని గ్రామాలు తిరిగి రైతుల లిస్టు తయారు చేసి కలెక్టర్లకు ఇచ్చి పదేళ్లు చేసిన పాపాలను కడుక్కోండి. పార్టీలో చేరేవారు మా పాలన నచ్చి చేరుతున్నారు. మేము ఎవరిని భయపెట్టి పార్టీలో చేర్చుకోవడం లేదు. మాకు కావలసినంత బలం ఉంది. చెరువులపై హరీష్ రావుకు మంచి అవగాహన ఉంది. అందుకే ఆయన హయాంలో కమిషన్ కాకతీయ వచ్చింది. చెరువుల కబ్జాలపై నిజనిర్ధారణ కమిటీ వేద్దాం. హరీష్ రావును ముందు పెడదాం. ఎవరి కబ్జాలు ఏంటో అప్పుడు తేలుతుంది." అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### హరీష్ రావు దొంగ అని నాకు తెలుసు: సీఎం రేవంత్ రెడ్డి

హరీష్ రావు దొంగ అని తనకు తెలుసునని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "రుణమాఫీపై హరీష్ రావు చేసిన సవాల్‌కు కట్టుబడి లేడు. రాజీనామా చేయకుండా హరీష్ రావు పారిపోయారు. ఓడిపోయిన దొంగ హరీష్ రావు. రుణమాఫీ అనేది నా కమిట్మెంట్ నేను చెప్పాను చేసి తీరాను. ఇచ్చిన హామీలపై మూడు పార్టీలు బహిరంగ చర్చలు జరుపుదాం. అన్ని పార్టీల మేనిఫెస్టోలపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి చర్చిద్దాం. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. అప్పుడు కూడా పారిపోవద్దు. ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. రుణమాఫీ కాలేదు అంటే కేటీఆర్, హరీష్ రావు గ్రామాలు తిరగాలి. రాష్ట్రంలో అన్ని గ్రామాలు తిరిగి రైతుల ఖాతాలను లిస్టు తయారు చేసి కలెక్టర్లకి ఇవ్వాలి

# గింజర్తి గ్రామంలో మెడికల్ క్యాంపు 98 మందికి వైద్య చికిత్సలు



రాజవొమ్మంగి**ఆగస్టు 28 జనం రిపోర్టర్ :**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తంటికొండ సచివాలయం గింజర్తి గ్రామంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సుష్మా ఆదేశాల మేరకు గింజర్తి గ్రామంలో ఎం ఎల్ హెచ్ పి లక్ష్మణ్ అధ్యక్షతన మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ మెడికల్ క్యాంపులో బీపీ షుగర్ తోపాటు జనరల్ వ్యాధిగ్రస్తులైన 96 మందికి హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి మందులు ఇవ్వటం జరిగింది బెడ్ రెస్ట్ పేషెంట్స్ బాలింతలు,గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ పిల్లలు, స్కూల్ విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది 8 మందికి మలేరియా రాపిడ్ టెస్ట్ లు చేయగా 8 మందికి నెగెటివ్ వచ్చిందని లక్ష్మణ్ తెలిపారు ఈకార్యక్రమంలో సర్పంచ్ శుభలక్ష్మీ,ఎం ఎల్ హెచ్ పీ లక్ష్మణ్, హెచ్ వి రమాబాయ్, లక్ష్మయ్య ఎఎన్ఎం సన్యాసమ్మ,ఆశాలు కుమారి,అమ్మిరాజు,చెల్లయమ్మ,తదితరులు పాల్గొన్నారు

## నిధులు సమకూర్చడం “ చంద్ర బాబుకే సాధ్యం”

- పోలవరం ప్రాజెక్టు కు నిధులు సమకూర్చడం పై హర్షం వ్యక్తం



వి.ఆర్.పురం, **ఆగస్టు 28 జనం రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదం వెనుక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వలనే సాధ్యం అయిందని మండల జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజలపై ఆయనకున్న చిత్త శుద్ధితోనే రాష్ట్రానికి నిధులు సమకూరుస్తున్నారని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి నిర్మాణానికి కేంద్రం కేంద్ర క్యాబినెట్ ఆమోదం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు పెండింగ్ సహా పూర్తిచేసేందుకు అవసరమైన నిధులన్నీ ఇచ్చేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్రవేయడం తో నిర్వాసితులకు కష్టాలు తీరతాయని అన్నారు. పోలవరం అంశంపై ఇప్పటికే ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్తో సీఎం చంద్రబాబు పలు దఫాలుగా చర్చలు జరిపి నిధులు సాధించారని అన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గృహప్రవేశంలో మిగిలిన భోజనాన్ని నిరుపేదలకు పంపిణీ



పొదిలి **ఆగస్టు 28 జనం రిపోర్టర్ :** పొదిలి వెంకయ్య స్వామి గుడి ప్రక్కన వై బ్రహ్మయ్య నాగమ్మ దంపతుల గృహప్రవేశం ఈరోజు జరిగినది ఈ గృహప్రవేశంలో 70 మందికి సరిపడా భోజనం మిగిలింది భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సభ్యులకు అందజేశారు భోజనాన్ని ఫౌండేషన్ వాళ్లు పొదిలి కాలేజ్ రోడ్డులోని శ్రీపతి నగర్ లో నిరుపేదలకు పంపిణీ చేశారు దీని సందర్భంగా ఫౌండర్ నరసింహారావు మాట్లాడుతూ వివాహాది శుభకార్యాలయాలలో మిగిలిన భోజనాన్ని 8500009928 నంబరుకు సంప్రదించినట్లయితే ఆ భోజనాన్ని సకాలంలో పేదలకు మీ పేరు మీదే అందజేస్తామని అన్నం పరబ్రహ్మ స్వరూపం కనుక అన్నాన్ని వృధా చేయొద్దని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నరసింహ, బ్రహ్మారెడ్డి, ఆంజనేయులు, రాధ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యమంలో 2000సంలో పోలీసు కాల్పులో చనిపోయినా అమరవీరులు రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి,బాలస్వామిలకు వాళ్ళులు..

రాష్ట్రంలో విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు మానుకోవాలి..




రేపల్లె **ఆగస్టు 28 జనం రిపోర్టర్ :** విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో రాష్ట్రంలో విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ ప్రజలు పోరాటంలోకిరావాలని సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్.మణిలాల్ పిలుపు నిచ్చారు.బుధవారం ముందుగా విద్యుత్ అమరవీరులా చిత్రపటాలాకి పూలమాలలుతో నివాళ్ళు తెలియచేయటం జరిగింది.ఆనంతరం మణి లాల్ మాట్లాడుతూ 1991 నూతన ఆర్థిక సంస్కరణలు ఆంధ్రరాష్ట్రంలో అమలుచేసే దానిలో భాగంగా 2000సంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం సుమారు 1000కోట్ల మేర విద్యుత్ చార్జీలు ప్రజలుమీద బారం పెంచినప్పుడు వామపక్ష పార్టీలు మూడునెలలు పాటు అనేక రూపాల్లో పోరాటాలు నిర్వహించి,చివరకి 2000 సంవత్సరం ఆగస్ట్ 28 చల్లో హైదరాబాద్ నిర్వహిస్తే అప్పటి రాష్ట్రప్రభుత్వం నిర్వహించినా పోలీసు కాల్పుల్లో వందలాది మంది గాయాలుపాలయ్యారు, రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి,బాలస్వామి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు.నేటికి 24సంవత్సరాలు పూర్తి అయంది. విద్యుత్ పోరాట అమరవీరులా త్యాగాలు వృథాకావని వారి పోరాట ఫలితం రాష్ట్రంలో ఏడు ఏళ్ల పాటు విద్యుత్ చార్జీలు పెంచలేదు.మళ్ళీ ఇప్పుడు రాష్ట్రంలో గతప్రభుత్వం సర్దుబాటు చార్జీలు,ట్రు ఆఫ్ చార్జీలు పేరుతో ఎప్పుడు పడితే అప్పుడు చార్జీలు పెంచి ప్రజలుదగ్గర 19వేల కోట్ల రూపాయలు అదనపు విద్యుత్ చార్జీలు వసూలు చేయటంతో పాటు,ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టాలని నిర్ణయం చేస్తే అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఇప్పటి తెలుగుదేశం పార్టీ స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి ప్రజల మీద విద్యుత్తు భారాలు వేయొద్దు అని ప్రకటనలు చేసి,ఇప్పుడు రాష్ట్రంలో అదానీ కంపెనీ ద్వారా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయటానికి పూనుకోవటం అంటే గత వైసీపీ ప్రభుత్వ విధానాలు అమలుచేయటమే అవుతుంది. గతంలో 2000సంవత్సరంలో కూడా విద్యుత్ చార్జీలు పెంచినా చంద్రబాబుగారి ప్రభుత్వమే మరలా ఇప్పుడు రాష్ట్రంలో ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టే విషయంలో అత్యుత్సాహం చూపిస్తుందని అన్నారు.స్మార్ట్ మీటర్లు నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు,కేంద్రప్రభుత్వం జాతీయ స్థాయిలో నూతన విద్యుత్ పాలసీలో బాగంగా రాష్ట్రప్రభుత్వాలు అమలు చేస్తున్న రాయితీలుని కూడా ప్రజలకు అందకుండా అని రకాల విద్యుత్ చార్జీలు పెంచాలని సంస్కరణలు,అమలుచేయలని నూతన విద్యుత్ పాలసీ అమలకుపూనుకోవటం,ఆ విధానాలను నేడు ఆంధ్రరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలుచేయాలనుకోవడం వల్ల ప్రజలమీద పెద్ద మొత్తంలో భారం పడుతుందని అన్నారు బషీర్బాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ ఛార్జీల భారాలుపై ప్రజలందరిని కలుపుకుని మరో ఉద్యమానికి సిద్ధమవుదామని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై. కిషోర్, కెవి.లక్ష్మణరావు, జె.ధర్మరాజు, డి.శ్రీనివాసరావు, యు.రామకృష్ణ, ఏం. వెంకటే శ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

# ఎస్ సి గురుకులాల్లో బ్రహ్మకుమారి సంస్థతో ఒప్పందం రద్దు చేసుకోవాలి

### లేకుంటే డిఎస్ఎస్ భవన్ ముట్టడిస్తాం

### చాతల్ల సదానందం రాష్ట్ర కన్వీనర్ డిమాండ్

హసన్ పర్తి మండలం **ఆగస్టు 28 జనం రిపోర్టర్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ సి గురుకులాల్లోని విద్యార్థుల మానసిక ఒత్తిల్లను తగ్గించేందుకు బ్రహ్మకుమారి సంస్థతో ట్రైనింగ్ క్లాసులు ఇప్పించే గురుకుల కార్యదర్శి శ్రీమతి డాక్టర్ వి ఎస్ అలుగు వర్షిణి గారి ఆలోచన వెంటనే వాపస్ చేసుకోవాలి లేకుంటే గురుకులాల తల్లితండ్రుల ఆధ్వర్యంలో డిఎస్ఎస్ భవన్ ముట్టడిస్తామని హెచ్చరికలు జారిచేస్తున్నాను మాపిల్లలకు సైకాలేజీ క్లాసులు కాదు కాలేజీ ఉపాధ్యాయులు కావాలి బ్రహ్మకుమారి సంస్థ ఒప్పందం వద్దు కోడింగ్ లాంటి విద్య కావాలి ఎస్సీ గురుకులాలలో సి బి ఎస్ సి సిలబస్ అందించాలి ఎస్ సి,ఎస్ టి,బి సి మైనార్టీ,జనరల్,కె జి బి వి లలో లేని బ్రహ్మకుమారి సంస్థ ఒప్పందం కేవలం సాంఘీక సంక్షేమ గురుకులంలోనే ఎందుకు? ఆర్ ఎస్ ఎస్ భావాలు ఎస్సీ విద్యార్థులకు అందించేటందుకు ఇది రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కుట్రలో భాగంగా అలుగు వర్షిని ముసుగులో దోపిడి గురి కాబో తున్న ఎస్ సి గురుకులలాలు హెల్త్ ప్రొఫైల్ గత కార్యదర్శులు ఉన్నప్పటినుండే హెల్త్ కమాండ్ ద్వారా ప్రొఫైల్స్ ఉన్నవి మళ్లీ ప్రత్యేకంగా కొత్తవి ఏంటివి అలుగు వర్షిని ఐఏఎస్, ఎస్సీ గురుకుల కార్యదర్శిగా జాయిన్ అయినప్పటి నుండి 1,సోషల్ వెల్ఫేర్ లో ఉన్న కోడింగ్ ఇంటర్నెట్ తొలగించారు 2.ఫైన్ నాట్స్ లో ఉన్న ఇంటర్ కళాశాల తొలగించారు ,సోషల్ వెల్ఫేర్ లో రాష్ట్రవ్యాప్తంగా సెకండ్ హిందీ టీచర్లను తొలగించారు , సి ఒ ఈ లలో ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సిఓ ఈ అసోసియేట్స్ టీచర్స్ ర్యాంకులు తీసుకొస్తుంటే సి ఓ ఈ అసోసియేషన్ కూడా తొలగించారు అదేవిధంగా 5, పెంచిన మెస్ చార్జీలను అమలు చేయలేదు. 6,అదే విధంగా మూడు నెలలుగా ఉంటావంతుంటే కుకింగ్ వారికి ఇప్పటికి వారి బిల్లులు ఇవ్వలేదు ,టీచర్స్ రిక్రూట్మెంట్ సక్రమంగా లేదు , స్పోర్ట్స్ జయింట్ సెక్రెటరీ ని తొలగించారు 9,పాఠశాల కళాశాలలో స్పోర్ట్స్ మెటీరియల్ లేదు 10,2004 విద్యా సంవత్సరం మూడు నెలలు కలుస్తున్న మూడు యూనిట్ టెస్ట్ లు కూడా కాలేదు ఎస్సీ



సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్య అస్తవ్యస్తంగా ఉంది పాఠశాలల విజిటింగ్స్ మంచి నాణ్యమైన భోజనం సన్న బియ్యం లేవు శానిటేషన్ సక్రమంగా లేవు 12,గురుకులల కు సొంత బిల్డింగ్ లేవు ఇన్ని సమస్య వలయంలో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కళాశాలలో ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా ఉండి కనీసం సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ లేడు అలుగు వర్షిని ఆర్ సి ఓ వ్యవస్థను రద్దు చేశారు ప్రజలకు దగ్గరలో ఉండే ప్రజ పాలన ఇదేనా? దూరంగా ఉండే పాలన జోనల్ వ్యవస్థను తీసుకొచ్చారు రాష్ట్రం దేశం ప్రజల వద్దకు పాలన చూశాం కానీ ప్రజల కు దూరంగా ఉండే ప్రజా పాలన ఎందుకు అని తెలంగాణ గురుకులాల,ప్రగతిశీల తల్లితండ్రుల సంఘం (పి పి ఎల్) రాష్ట్ర కన్వనర్ చాతల్ల సదానందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను

# కేంద్ర పాలిత ప్రాంతంగా తలపిస్తున్న జయగిరి గ్రామం

హసన్ పర్తి మండలం **ఆగస్టు 28 జనం రిపోర్టర్ :**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామానికి ఎనలేని సమస్యలు ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎంతమంది నాయకులు వచ్చిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు జయగిరి గ్రామం మాత్రం ఎక్కడున్నావ్ అంటే అండమాన్ దీవుల్లో ఉన్నట్టు దానిని కేవలం ప్రధానమంత్రి, గవర్నర్ మాత్రమే పాలిస్తున్నట్టు కేంద్ర పాలిత ప్రాంతంగా తయారయింది ప్రజలు ఎన్నిసార్లు నాయకులకు అధికారులకు, మొరపెట్టుకున్న పట్టించుకున్న నాధుడే లేదు ఇక జయగిరి గ్రామం విషయానికి వస్తే సంపదలో అమోఘం ఊరు చుట్టూ గుట్టలు దానిలో నాలుగు స్టోన్ కేసర్లు, మూడుగ్రానైట్ కోరీలు, నిత్యం గ్రామం నుండి సంపదే, సంపద, ఎక్కడెక్కడి నుండో మా ఊరికి వచ్చి మా ఊరి సంపదను దోస్కెళ్లిపోతున్నారు కానీ గ్రామ ప్రజలకు గాని, గ్రామానికి గాని, ఒరిగిందేమీ లేదు,ఎందుకంటే ఇక్కడి గ్రామ ప్రజలు బతుకుదెరువు కోసం వివిధ పనుల కోసం గ్రామాన్ని వదిలి వెళ్లి బతుకుతున్నారు అదే ఈ గ్రామానికి మాత్రం వేరే వేరే గ్రామాల నుండి ఇక్కడికి వచ్చి బతుకుతున్నారు అది ఎలా అంటే జయగిరి గ్రామం అంటేనే ఊరు చుట్టూ గుట్టలు, అంటే మామూలు గుట్టలు కాదు బంగారుగనులు, ఈ జయగిరి గ్రామంలో నాలుగు స్టోన్ కేసర్లు,మూడు పెద్ద గ్రానైట్ కోరీలు, ఉన్నాయి హనుమకొండ జిల్లాలోనే అతి పెద్ద గ్రానైట్ వ్యాపారం ఈ జయగిరి గ్రామం నుండే జరుగుతుంది, నిజంగా చెప్పాలంటే జయగిరి గ్రామం గ్రానైట్ వ్యాపారం ఒక్క రోజుకు కోట్లల్లో వ్యాపారం నిత్యం జరుగుతూనే ఉంటుంది ఇంత ఖనీజా, సంపాదన ఇచ్చిన ఈ గ్రామం అభివృద్ధికి నోచుకోవడం లేదు మీకు సందేహం కలగవచ్చు ఒక్క రోజుకు కోట్లల్లో వ్యాపారం జరిగే గ్రామం అభివృద్ధికి నోచుకోకపోవడం ఏమిటని ఇక్కడే మనం ఆలోచన చేయాలి, అది ఏమిటి అంటే ఎన్నో రాజకీయ పార్టీలు వచ్చాయి, రాజకీయ నాయకులూ కూడా వచ్చారు, అందరూ అధికారులు కూడా గ్రామానికి వచ్చారు,





గ్రామానికి మాత్రం ఏం చేయలేకపోయినారు,నిత్యం ఊరు నుండి లక్షల్లో వెళ్లే వ్యాపారం తప్ప గ్రామానికి తిరిగి ఒక్క రూపాయి కూడా రాలేదు అభివృద్ధి అనేది జరగలేదు జయగిరి గ్రామం హనుమకొండ జిల్లాకే కూత వేటు దూరంలోనే ఉంది కానీ ఊరికి సరిగా రోడ్డు లేదు జయగిరి టు హసన్పర్తి కి రోడ్డు చిన్నది 12 ఫీట్ల రోడ్డు ఉన్నది ఈ రోడ్డుకు నాలుగు స్టోన్ కేసర్ల లారీలు ట్రాక్టర్లు నడవాలి, నాలుగు గ్రానైట్ కోరీల పెద్ద పెద్ద ట్రాలీ లారీలు నడవాలి, ఈ మధ్యనే మునిపల్లిలో ఒక రైస్ మిల్ ఏర్పాటయింది ఆ రైస్ మిల్లు లారీలు కూడా ఈ రోడ్డు లోనే నడవాలి, ఇదే రోడ్డుపై మూడు గ్రామాల ప్రజలు కూడా ప్రయాణం చేయాలి, అది ఆటోల ద్వారా కావచ్చు, కార్ల ద్వారా, బైకుల ద్వారా కావచ్చు, ట్రాక్టర్ల ద్వారా కావచ్చు, ఇలా నిత్యం బిజీగా ఉండే ఈ రోడ్డుతో జయగిరి గ్రామ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు, ఎందుకంటే ప్రయాణంలో ఏ ఒక్క లారీ వాడు సైడ్ ఇవ్వడు,ఏ ఒక్క పెద్ద గానెట్ లారీ వాడు సైడ్ ఇవ్వడు, ఎలాగోలా నిత్యం ప్రయాణం సాగిస్తూనే ఉన్నారు కానీ ఇదే రోడ్డుకు మరో పెద్ద సమస్య అదేమిటంటే కాకతీయ కెనాల్ వంతెన ఈ వంతెన నాకు తెలిసి 1945 మధ్య 1950 సంవత్సరంలో ఈ కెనాల్ వంతెనలను ఏర్పాటు చేశారు కావచ్చు అప్పటినుండి ఇప్పటివరకు ఏ ఒక్కరు ఈ చిన్న వంతెన మీద తట్టెడు సిసి పోసిన దాఖాలు లేదు, కానీ ఈ కాకతీయ కెనాల్ వంతెన రవాణా ప్రయాణ విషయంలో నిత్యం బిజీగా మారింది,ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ వంతెన పరిస్థితి ప్రమాదకరంగా మారింది, వంతెనకు ఉన్న సైడ్ వాల్స్ ఆ వెహికల్, ఈ వెహికల్, లారీలు, ట్రాక్టర్లు, వాటిని ఢీకొట్టగా సైడ్ వాల్స్ ప్రమాదం అంచుల్లో ఉన్నవి,వర్షం పడితే చాలు వంతెన పై నీళ్లు దానిపై ప్రయాణం చేద్దామంటే వణుకు పుడుతుంది ప్రమాద అంచుల్లో ఈ వంతెన ఉన్నది అయినా దీనిని పట్టించుకున్న నాధుడే లేదు దీనికి తోడు పెద్దపెద్ద గ్రానైట్ లారీలు ఈ వంతెన పైనుండే ప్రయాణం చేస్తున్నాయి ఇంత ప్రమాదకరమైన వంతెనపై ప్రయాణం చేస్తున్న ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు స్టోన్ కేసర్ వాళ్ళు గాని, గ్రానైట్ కోరిల వాళ్లు గానీ, రైస్ మిల్ వాళ్లు గాని, ప్రైవేట్ స్కూల్ యజమానులు గాని, కాకతీయ కెనాల్ అధికారులు కానీ, రోడ్డు రవాణా అధికారులు గానీ పట్టించుకున్న వారే లేరు, ప్రమాదవశాత్తు ఈ వంతెన కూలిపోతే గనుక మూడు గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడతారు ఎందుకంటే ఈగ్రామ ప్రజలు అవసరాల నిమిత్తం నిత్యం ఈ వంతెన పై ప్రయాణం చేయాలి ఎక్కడ ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు ఇప్పటికైనా కాకతీయ కెనాల్ అధికారులు స్పందించి ఈ వంతెన పైనుండి ఓవర్ లోడ్ వెహికల్స్ వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు తమ ఆవేదనను తెలియజేస్తున్నారు అదేవిధంగా జయగిరి గ్రామంలో నుండనిత్యం కోట్ల రూపాయలతో వ్యాపారం చేస్తున్న గ్రానైట్ యజమానుల ను, స్టోన్ కేసర్ యజమానుల ను,గ్రామ ఆస్తులను అనుభవిస్తూ గ్రామ అభివృద్ధిని విస్మరిస్తూ విచ్చల విడిగా వ్యాపారం చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని వారిని గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వ అధికారులకు రాజకీయ నాయకులకు జయగిరి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## అమృత్ గౌడ్ కు ఘన నివాళులు



ఆత్మకూర్ వనపర్తి జిల్లా **ఆగస్టు 28 జనం రిపోర్టర్ :** మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహులు గౌడ్ కుమారుడు అమృత్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం మక్తల్ పట్టణంలో దశదిన కర్మ సందర్భంగా ఆత్మకూర్ మాజీ ఎంపీపీ, ఎం వి రామన్ స్కూల్ అధినేత డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ , మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు సిరాజ్ అహ్మద్ , సీనియర్ జర్నలిస్టు సాక్షి రఫీ నరసింహులు గౌడ్ అమృత్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. భగవంతుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. అమృత్ గౌడ్ మరణం ఆ కుటుంబానికి ఎంత శోఖాన్ని మిలిగించిందని మొగిలి శ్రీధర్ గౌడ్ అన్నారు చిన్న వయసులో అమృత గౌడ్ మృతి చెందడం తండ్రిగా నరసింహులు గౌడ్ కు ఎంతో విషాదాన్ని మిలిగించిందని ఆ దేవుడు ఆయన కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని శ్రీధర్ గౌడ్ అన్నారు.

## క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులకు ఘన సన్మానం



అల్లూరి జిల్లా **ఆగస్టు 28 జనం రిపోర్టర్ :** రంపచోడవరం డివిజన్ దైవ సేవకులు గంగవరం మండలం పాస్టర్స్ అసోసియేషన్ తరపున రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి ఆమె భర్త నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు విజయభాస్కర్ లను బుధవారం ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతూ మా యెక్క గెలుపుకు సహాయ సహకారాలు అందజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో 11 మండలాల క్రైస్తవ సంఘాల ప్రతినిధులు,గంగవరం మండలం ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## చిల్డ్రన్స్ పార్క్ మందుబాబులకు అడ్డా...



నార్పల **ఆగస్టు 28 జనం రిపోర్టర్ :** మండల కేంద్రంలోని ఉయ్యాలకుంట కాలనీలో ఉన్న చిల్డ్రన్స్ పార్క్ మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని సింగనమల నియోజకవర్గం ఏఐఎస్ఎఫ్ నాయకులు నవీన్ పేర్కొన్నారు. బుధవారం చిల్డ్రన్స్ పార్కును ఏఐఎస్ఎఫ్ నాయకులు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడి పార్కులోనే అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, ఇక్కడికి వచ్చే గర్భవతులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చిల్డ్రన్స్ పార్కులో జరిగే అసాంఘిక కార్యకలాపాలకు అధికారులు నిరోధించాలని కోరారు. కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం నవీన్, మండల ఏఐఎస్ఎఫ్ నాయకులు జయ నరసింహ, రామాంజి, రహీం, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లె రూరల్ సీఐ గా ఆర్ సురేష్ బాధ్యతలు స్వీకరణ

### అడవుల దీవి ఎస్ఐ గా వి రవి శంకరరెడ్డి భాధ్య తలు స్వీకరణ






రేపల్లె **ఆగస్టు 28 జనం రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బదిలీల్లో భాగంగా పోలీస్ డిపార్ట్మెంట్ నుండి అనేక మందిని బదిలీ చేయడం ప్రజలకు విదితమే బుధవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ కు సీఐగా ఆర్ సురేష్ బాధ్యతలు స్వీకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ పై ఉక్కు పాదం మోపుతామన్నారు తమ పరిధిలో దొంగతనాలు జరగకుండా అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ప్రజలకు ఎటువంటి అవసరాలు ఉన్న ప్రమాదృష్టి కి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు నియోజక వర్గంలోని నిజాంపట్నం మండలం అడవుల దీవి పోలీస్ స్టేషన్కు నూతనంగా వి రవిశంకర్ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు నిబంధనల ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తానని ఆయన తెలియజేశారు సిబ్బంది అభినందనలు తెలియజేశారు

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకురాలికి పీహెచ్డీ ప్రధానం.



పొన్నూరు **ఆగస్టు 28 జనం రిపోర్టర్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ అన్నం నాగలక్ష్మికు తమ యూనివర్సిటీ పీహెచ్డీ పట్టాను అందజేసిందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ “స్క్రీనింగ్ అండ్ ఎవాల్యూషన్ ఆఫ్ బయోయాక్టివ్ మెటబోలైట్స్ ఫ్రమ్ కుర్కుమ లోంగ అండ్ టినోస్పోర కార్డిఫోలియో అగెనెస్ట్ పల్మనరీ ఫిబ్రోసిస్ ఇన్ మైస్” అనే అంశంపై ఆమె పరిశోధన చేశారని తెలియజేశారు. ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్.కృపానిధి గైడ్గా వ్యవహరించారని పేర్కొన్నారు. డాక్టరేట్ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ అన్నం నాగలక్ష్మిను వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# బషీర్ భాగ్ కాల్పుల ఘటనకు 24 ఏళ్లు పూర్తి : సిపిఎం



అమరచింత వనపర్తి జిల్లా ఆగస్టు 28 జనం రిపోర్టర్ : బషీర్ బాగ్ కాల్పుల ఘటన జరిగి నేటికీ 24 సంవత్సరాలు పూర్తయిందని సిపిఎం మండల కార్యదర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి అన్నారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలో విద్యుత్ అమరవీరుల వర్ధంతి సభను సిపిఎం నాయకులు నిర్వహించారు. ఆగస్టు 28 బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా జిఎస్ గోపి పార్టీ మండల నాయకులు వెంకటేష్ రమేష్ అజయ్ అన్నారు. 2000 సంవత్సరం ఆగస్టు 28న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలపై కరెంటు చార్జీలు తగ్గించాలని హైదరాబాద్ చలో అసెంబ్లీ సందర్భంగా బషీర్బాగ్ దగ్గర శాంతియుతంగా కరెంటు చార్జీలు తగ్గించాలని ధర్నా నిర్వహిస్తున్న ప్రజలపై అమానుషంగా పోలీసులు గుర్రాలతో తొక్కించి లాఠీ చార్జి చేసి పోలీసులు జరిపిన కాల్పుల్లో కామ్రేడ్ విష్ణువర్ధన్ కామ్రేడ్ బాలస్వామి కామిరెడ్డి రామకృష్ణ తుపాకీ గుండ్లకు బలయ్యారని అన్నారు. అప్పటి ఘటనకు 24 సంవత్సరాలు పూర్తయ్యాయని అన్నారు. ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రయత్నం చేస్తే విద్యుత్ పోరాటం గుర్తు చేసుకోవాలని అప్పటి ప్రపంచ బ్యాంకు అధ్యక్షుని జీతగాడు చంద్రబాబు నాయుడును నుప్రజలు తిప్పి కొట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు శ్యాంసుందర్ బుచ్చన్న రాఘవేంద్ర తిరుమలి శీను రాము వెంకటేష్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధరాచెర్ల పంచాయతీలో పారిశుద్ధ్య చర్యలు




నార్పల ఆగస్టు 28 జనం రిపోర్టర్ : మండలంలోని సిద్ధరాచెర్ల పంచాయతీలో సర్పంచ్ సాకే రామాంజనేయులు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య చర్యలను బుధవారం చేపట్టారు. పారిశుద్ధ్య చర్యలతో పాటు దుర్గం గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి అంగన్వాడీ కేంద్రం, ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. పంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండటానికి అపరిశుభ్ర ప్రాంతాల్లో దోమల మందు పిసికారి చేసి, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు సర్పంచ్ సాకే రామాంజనేయులు, బి. కొత్తూరు ప్రభుత్వ వైద్యులు మహేంద్ర నాథ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, గ్రామీణులు తమ సమీప పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. జబ్బు చేసిన వెంటనే సమీప వైద్య శాలలో వైద్య సేవలను పొందాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సాకే రామాంజనేయులు, బి. పప్పూరు ప్రభుత్వ వైద్యులు మహేంద్ర నాథ్, వైద్య సిబ్బంది శివకుమార్, ఫరీదా భాను, అమృతాంజలి, ఆశ వర్కర్ వీరనారాయణమ్మ, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సంగం డెయిరీ యూనిట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



పొన్నూరు ఆగస్టు 28 జనం రిపోర్టర్ : సంగం డైయిరీ కార్యకలాపాలు తెలంగాణ రాష్ట్రానికి విస్తరించే లక్ష్యంతో బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామం లో లక్షన్నర లీటర్ల కెపాసిటీతో అత్యాధునికమైన యంత్రసామగ్రితో కూడిన ట్రయల్ రన్ పూజా కార్యక్రమాన్ని చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర ఆయన సతీమణి జ్యోతిర్మయి ప్రారంభించారు. కార్యక్రమంలో పాలకవర్గసభ్యులు, మేనేజింగ్ డైరెక్టర్ , ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం ధూళిపాళ్ల మాట్లాడుతూ సంగం నుండి తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాదు, మహబూబ్నగర్ తదితర జిల్లాలకు డైరీ ఉత్పత్తులను వినియోగదారులకు అందించే లక్ష్యంతో ఉన్నామనీ ఈ డైరీ ప్లాంట్ కు అనుబంధంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలలో ఆరు చిల్లింగ్ సెంటర్లను త్వరలో ఏర్పాటు చేయబోవుతున్నామని నరేంద్రకుమార్ తెలియచేసారు. భవిష్యత్తులో మూడు లక్షల లీటర్ల కెపాసిటీ కి విస్తరించు విధముగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసామన్నారు. అనంతరం పాలకవర్గ సమావేశం జరిగినది.

# ఎన్. హెచ్. ఆర్.సి. డబ్ల్యూ ఈ. ఓ. రాష్ట్ర ఉపాధ్యక్షులు గా గన్నారపు భాస్కర్ ఎన్నిక.



హసన్ పర్తి మండలం ఆగస్టు 28 జనం రిపోర్టర్ : నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్ ఏంపవర్మెంట్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గా ఆర్గనైజేషన్ ఫౌండర్ , చైర్మన్ మహ్మద్ మోయినొద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మోయినొద్దీన్ మాట్లాడుతూ గన్నారపు భాస్కర్ ప్రస్తుత సమాజం పట్ల , మానవ హక్కుల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా గుర్తించి అతనికి ఈ బాధ్యతలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గా బాధ్యతలు చేపట్టిన గన్నారపు భాస్కర్ మాట్లాడుతూ చైర్మన్ మోయినొద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నేను ఈ పదవి పట్ల బాధ్యత వహిస్తూ సమాజంలో ఎవరి హక్కులకు భంగం కలిగినా ముందుండి సమస్యను శాశ్వతంగా పరిష్కరించుటలో ముందుంటానని అన్నారు. రాష్ట్ర స్థాయిలో పదవితో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. ఈ పదవి కోసం నాకు సహకరించిన ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యూ ఈ ఓ సభ్యులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# పాకూరు నీళ్లనే త్రాగడానికి, అన్నం, కూరలు అండడానికి ఉపయోగిస్తున్నా వైనం....

### -అస్వస్థకు గురైన విద్యార్థులు....

### -ప్రధానోపాధ్యాయున్ని తక్షణమే సస్పెండ్ చేయాలి....

### -ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం...




రామగుండం ఆగస్టు 28 జనం రిపోర్టర్ : గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతున్న ప్రధానోపాధ్యాయుని వెంటనే సస్పెండ్ చేయాలని నిరసన తెలుపడం జరిగిందని ,ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం గాంధీనగర్ లోని సెక్టార్ 2 సింగరేణి పాఠశాలలో త్రాగడానికి కూడా త్రాగునీరు శుభ్రంగా లేవని, పాకూరుతో కూడిన నీళ్లే త్రాగడానికి, అన్నం, కూరలు అండడానికి ఉపయోగిస్తున్నారని, దీనివలన విద్యార్థులు అస్వస్థకు, అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన అన్నారు. గతంలో పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రధానోపాధ్యాయుని దృష్టికి తీసుకెళ్లినప్పటికిని పాఠశాలను అభివృద్ధి చేయకుండా నాకైతే జీతం వస్తది దర్జాగా కూర్చొని తినొచ్చు, అనే ధోరణితో,నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయునికి చాలా సార్లు విన్నవించిన నిర్లక్ష్యపు సమాధానాలు చెప్తున్నారని తల్లిదండ్రులు చెప్పారని ఆయన అన్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న, నిర్లక్ష్యపు సమాధానాలు చెప్తున్నా, సమస్యలు పరిష్కరించని ప్రధానోపాధ్యాయునిపై విద్యాధికారులు, సింగరేణి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు .ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల సమస్యలను పరిష్కరించి త్రాగునీరు,నాణ్యమైన భోజనం ,కూరలను అందించాలని,లేని పక్షంలో పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఇంకా ఈ కార్యక్రమంలో సంగే రాహుల్, చైతన్య ,సంపత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణ....

### నీరు నిల్వ ఉండటం వల్ల వచ్చే ప్రమాదాలపై విస్తృత ప్రచారం.....

### త్రాగు నీటి లీకేజీలను ఎప్పటికప్పుడు అరికట్టాలి...

### ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కనీస మౌలిక వసతులు కల్పించాలి....

### ధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం ఆగస్టు 28 జనం రిపోర్టర్ : మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మాత్రమే సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు .బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి సెంటర్, వైరల్ జ్వరాలకు గురైన బాధితుల ఇండ్లు, కటికనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రైతు వేదిక, మల్లాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ధర్మారం తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యలు, త్రాగునీటి సరఫరా, ప్రజారోగ్యం, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, రేషన్ సరఫరా, ఇందిరా మహిళా శక్తి మొదలగు పలు అంశాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ప్రతి ఇంటి నుంచి రోజు చెత్త సేకరించి, దానిని సెగ్రిగేట్ చేయాలని అన్నారు. గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా సజావుగా ఉండేలా పర్యవేక్షించాలని, ఎక్కడైనా వచ్చే నీటి లీకేజీలు వంటి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వాయం చేసుకుంటూ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వైరల్ జ్వరాలు, డెంగ్యూ జ్వరాల వ్యాప్తి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీరు నిల్వ ఉండటం వల్ల వచ్చే ప్రమాదాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు మొదలగు సిబ్బంది ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. రెగ్యులర్ గా ఫాగ్గింగ్ నిర్వహించాలని, మురికి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు.గ్రామంలో వన మహోత్సవం కింద నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో ఫ్యాన్, కుర్చీ విద్యుత్ సరఫరా లైట్లు మొదలగు మౌలిక వసతుల కల్పన చేయాలని కలెక్టర్ సూచించారు.ధర్మారం మండలం పరిధిలో ఉన్న గ్రామాలలో పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు సెప్టెంబర్ 30 నాటికి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో ఉండే విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అవసరమైన చోట నూతన విద్యుత్ లైన్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో ఎక్కడ డార్క్ ఏరియా ఉండకుండా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మహిళా స్వశక్తి సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అందించే రుణాలను సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, మండల ప్రత్యేక అధికారి , పంచాయతీరాజ్ శాఖ డీఈ , మిషన్ భగీరథ డీఈ రోహిత్, ఎంపీడీవో ,తహసిల్దార్ ఎ.రజిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ రామగుండం వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు...

### ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యంగా ఉంటేనే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలుగుతాము...

### -పోలీస్ కమిషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్....





రామగుండం ఆగస్టు 28 జనం రిపోర్టర్ :బుధవారం రామగుండము పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో ఉచిత హెల్త్ క్యాంప్ ను లయన్స్ క్లబ్ రామగుండం వారి సౌజన్యంతో పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హెల్త్ క్యాంపును ప్రారంభించి, ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ దుమ్ము, దూళి, వెహికల్ పొల్యూషన్ కి గురి కావడం జరుగుతుంది అని అన్నారు. కావున ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, అధికారులు, సిబ్బంది ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా బారినపడకుండా ఉండేందుకు, తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని మనం తీసుకునే అన్ని రకాల ఆహార పదార్థాల విషయం లో జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో కలవని 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి, మందులు వాడే దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లకు, ముఖ్యంగా వైద్య శిబిరాన్ని నిర్వహించడంలో ఉదారత చూపిన లయన్స్ క్లబ్ వారికీ పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. సిబ్బంది కి కన్ను టెస్ట్, డెంటల్ సమస్యలు, ఆర్థోపెడిక్, బీపీ, షుగర్, ఈసీజీ, అనుభవజ్ఞులైన డాక్టర్లచే వైద్యపరీక్షలు నిర్వహించారు. పోలీసు అధికారులు సిబ్బంది 300 మంది వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగినది. సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమం పట్ల సిపి గారు తీసుకుంటున్న శ్రద్ధ విశేషమైనదని, ఉచిత మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేసినందుకు అధికారులు, సిబ్బంది సిపి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సురేంద్ర, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, ఆర్ఐ లు దామోదర్, మధు, శ్రీనివాస్, సంపత్, వామన మూర్తి లు, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, జోన్ చైర్మన్ కే రాజేందర్. సెక్రటరీ ఎల్లప్ప, ట్రెజరర్ గోవర్ధన్ రెడ్డి, డాక్టర్స్ కె. లక్ష్మి ప్రసాద్ ఎండీ జనరల్ , కె. గోపి కృష్ణ, ఎం ఎస్, ఎం సి ఎచ్(యూరాలజీ ), శ్రీకాంత్ ఎం డి ఎస్ , నాగి రెడ్డి ఎం ఎస్ ( ఆర్థో), దుర్గ ప్రసాద్, ఎం ఎస్ (ఆర్థో) , మల్లికార్జున్ ఎం డి ఎస్ (డెంటల్), రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లగుంట పోచ లింగం, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# మంజూరైన గృహాలను నిర్మించకుంటే రద్దయ్యే అవకాశం.

### -రానున్న జూన్ నాటికీ మంజూరైన ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలి.

### -గృహనిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయండి.

### -కాలనీలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం

### -ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. సృజన.





ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ఆగస్టు 28 జనం రిపోర్టర్ :పేదవానికి సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై పథకం ద్వారా పక్కా గృహాలను మంజూరు చేయడం జరిగిందని లబ్ధిదారులు మంజూరైన ఇళ్ల నిర్మాణం చేపట్టి రానున్న జూన్ మాసం నాటికీ పూర్తి చేయకుంటే నిధులు విడుదలయ్యే అవకాశం ఉండదని గృహాలను నిర్మించుకోవడంలో లబ్ధిదారులుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన సూచించారు. జి కొండూరు సమీపంలో నిర్మాణంలో ఉన్న గృహనిర్మాణ లేఅవుట్ ను బుధవారం జిల్లా కలెక్టర్ జి. సృజన సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి అనంతరం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి కొండూరు సమీపంలో నిర్మిస్తున్న లేఅవుట్ నందు 360 మంది లబ్ధిదారులకు గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటిలో 51 గృహా నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని 164 బిలో బేస్మెంట్ లెవెల్, 91 బేస్మెంట్ లెవెల్, 2 లింటల్ లెవెల్, 11 రూఫ్ లెవెల్, 34 రూఫ్ కాస్టింగ్ లెవెల్ దశలలో ఉన్నాయన్నారు. పేదలకు మంజూరు చేసిన గృహాలను రానున్న జూన్ నాటికీ తప్పనిసరిగా పూర్తి చేయవలసి ఉటుందన్నారు. నిర్మాణాలను చేపట్టకుంటే మంజూరైన గృహాలు రద్దవుతాయని భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం నుండి గృహాలు మంజూరయ్యే అవకాశం ఉండదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు లబ్ధిదారులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ గృహ నిర్మాణాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలనీలలో రోడ్లను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గృహా నిర్మణాలకు సంబంధించి లబ్ధిదారులకు చెల్లింపుల విషయంలో నిధుల కొరత లేదని పూర్తి చేసిన పనులకు ఎప్పటికప్పుడు చెల్లింపులు జరిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు నివేదిక సమర్పించాలని జలజీవన్ మిషన్ ఉపాధిహామీ నిధులతో పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సృజన ఆదేశించారు. లేఅవుట్ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట గృహా నిర్మాణ శాఖ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. రజిని కుమారి, హౌసింగ్ ఇఇ గఫూర్, డీఈ శ్రీనివాసరావు, డీఎస్ఓ మోహన్ బాబు, ఎంపీడీవో అనురాధ పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



పొన్నూరు ఆగస్టు 28 జనం రిపోర్టర్ : చేబ్రోలు మండలం శేకూరు గ్రామ0లో రైతులు పంట కాలువ సమస్యను పరిష్కరించాలని గతవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ దృష్టికి తీసుకువెళ్ళరు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల బుధవారం రైతుల కష్టాలను గమనించి కాలువపై స్వయం గా పర్యటించి కాలువ మొదలైన దగ్గర నుంచి చివరి సాగువరకు పరిశీలించి కాలువ పై ఉన్న సమస్యలను స్వయం గా చూసి సంబంధిత అధికారులతో సంప్రదించి కాలువ నీటి ప్రవాహానికి అడ్డుగా వున్న తూటికాడను తొలగించి రైతులకి నీరు ఇప్పించడం జరిగినది. రైతులు అందరూ పని చేసే ప్రభుత్వం ,రైతులభాదలు పట్టించుకొనే శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.గత 5 సంవత్సరములు వైసిపి పాలనలో ఈ కాలువను రైతుల భాధలను పట్టించుకొన్న నాథుడే లేదని వారు ఆరోపించారు.

# ఈ నెల 31న మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

రేపల్లె ఆగస్టు 28 జనం రిపోర్టర్ : రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఈ నెల 31వ తేదీన స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ తెలియజేశారు బుధవారం మాట్లాడుతూ అత్యవసర సమావేశంలో 16 అంశాలతో కూడిన ఎజెండాను తయారు చేయడం జరిగిందని ఎంశాలపై కౌన్సిల్ సభ్యులు చర్చలు జరిపి ఆమోదించవలసి ఉందని ఆమె తెలిపారు ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ అధికారులు పాల్గొనాలని ఆమె తెలియజేశారు

# ఏపీ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా ఇద్దరి ప్రమాణ స్వీకారం



పొన్నూరు ఆగస్టు 28 జనం రిపోర్టర్ :ఆంధ్రప్రదేశ్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా జస్టిస్ జ్యోతిర్మయి, జస్టిస్ గోపాల కృష్ణారావు ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్సింగ్ వారితో ప్రమాణం చేయించారు. అదనపు జడ్జిలుగా ఉన్న వీరిని శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలని ఈ నెల 13న సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఇటీవల ఆమోదం తెలిపారు.


## డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తే కఠిన చర్యలు....

### డిప్యూటీ సివిల్ సర్జన్ గైనకాలజి స్పెషలిస్ట్ డాక్టర్ అయేషా ఉస్మాన్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం ఆగస్టు 28 జనం రిపోర్టర్ : డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేసే ప్రభుత్వ వైద్యుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో డిప్యూటీ సివిల్ సర్జన్, గైనకాలజి స్పెషలిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అయేషా ఉస్మాన్ గత 8 నెలల నుంచి విధులకు సరిగ్గా హాజరు కాకుండా, ముందస్తు అనుమతి లేకుండా సెలవులు వినియోగించుకోవడం గమనించామని, గత 8 నెలలో ఆ డాక్టర్ ఒక రోజు కూడా రెసిడెంట్ డాక్టర్ గా 24 గంటల డ్యూటీ నిర్వహించలేదని తెలిపారు. ఎమర్జెన్సీ సేవలలో విధులు నిర్వహించే వైద్యురాలు విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని పరిగణలోకి తీసుకుంటూ, డిప్యూటీ సివల్ సర్జిన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ గైనకాలజిస్టులు వారికి కేటాయించిన డ్యూటీ సమయంలో ఆస్పత్రులలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే వైద్యుల పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న దద్దాల



కనిగిరి ఆగస్టు 28 జనం రిపోర్టర్ :హనుమంతునిపాడు మండలం నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి కుమార్తె పుష్పాలంకరణ వేడుకలు బుధువారం ఘనంగాజరిగాయి. ఈకార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో హనుమంతునిపాడు మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాస రెడ్డి, కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, హనుమంతునిపాడు సర్పంచ్ లు కత్తి రాజారావు, వైసీపీ నాయకులు స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, నాగేంద్ర,ఆదినారాయణ రెడ్డి,ఖాసీంసా,కటికల వెంకటరత్నం, గోబ్బిళ్ల శ్రీను,దాదిరెడ్డి మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా మొక్కలు పంపిణీ

### మహిళా సంఘాలకు మొక్కల పంపిణీ



ఆమదాలవలస. ఆగస్టు 28 జనం రిపోర్టర్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మహిళా సంఘ సభ్యులకు స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ కిరణ్ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని వెలుగు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏ.పీ.ఎం. పైడి కూర్మారావు ఆధ్వర్యంలో జరిపించారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి, భూమి మీద నివసిస్తున్న సమస్త జీవరాసులన్నింటికీ అవసరమైన ఆక్సిజన్ ఉచితంగా అందించే చెట్లును నాటి, వాటి సంరక్షణ బాధ్యతను అందరూ బాధ్యతగా తీసుకోవాలని ఏ.పి.ఎం. మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు రమణ ,చంద్రరావు, రామప్పడు, హరికృష్ణ,ఉమా, సుభద్ర ,స్టేట్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ కామేశ్వరరావు, మధు ,శివ తదితరులు పాల్గొన్నారు.

## తిరోగమన దిశలో గోదావరిఖని పట్టణ అభివృద్ధి....

- గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, ఎన్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు...




రామగుండం ఆగస్టు 28 జనం రిపోర్టర్ : స్థానిక గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ. రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలల కాలం అవుతుందని, ఎమ్మెల్యే గా గెలవక ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ మొదలవక ముందు ఓపెన్ కాస్ట్ లు ఏర్పాటుకు వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోఖోలు, నిరాహార దీక్షలు చేసారని, కానీ ఆ నాయకులే ఇప్పుడు రాష్ట్రంలో, నియోజకవర్గంలో, కార్పోరేషన్ లో అధికారంలో ఉన్నారని, గోదావరిఖని చుట్టుప్రక్కల ఉన్న పట్టణాలు మంథని, పెద్దపల్లి, మంచిర్యాల అభివృద్ధి లో ముందుకు పోతుంటే, గోదావరిఖని మాత్రం అభివృద్ధిలో తిరోగమనం దిశలో పోతున్నదని అన్నారు. గోదావరిఖని పట్టణానికి 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ గుదిబండలా తయారు అయ్యిందని, ఒకప్పుడు 50 మీటర్ల ఎత్తులో ఉన్న ఓపెన్ కాస్ట్ 60 మీటర్లు, 90 మీటర్లు, 120 మీటర్ల ఎత్తు వరకు పెంచడం జరిగిందని, ఇప్పుడు 150 ఎత్తు పెంచడానికి సింగరేణి యాజమాన్యం ప్రయత్నాలు చేస్తున్నారని, 150 మీటర్ల ఎత్తు వలన గోదావరిఖని పట్టణానికి అడ్డు గోడ కట్టినట్టు అవుతుందని, దీని వలన గోదావరిఖని పట్టణ ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, ఓపెన్ కాస్ట్ వలన గాలిలో దుమ్ము దూళి చేరి ప్రజలు శ్వాసకోస సంబంధ వ్యాధులు, గుండె జబ్బులు, చర్మ వ్యాధులు వస్తున్నాయని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేదల బతుకుల మీద, కష్ట జీవుల కడుపుల మీద బుల్డోజర్లు తోలుతున్నాడని, కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యతిరేకించిన సింగరేణి 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ గోదావరిఖని పట్టణాన్ని మింగేస్తున్న నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని, సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ లో వచ్చే మట్టిని మూసివేయబడ్డ ఓపెన్ కాస్ట్ లలో నింపాలని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈ దిశగా ఆలోచన చేయాలని, 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ మీద పోరాటం చేయాలని, ఓపెన్ కాస్ట్ ఎత్తు పెంచకుండా చర్యలు తీసుకొని, ఓపెన్ కాస్ట్ ఎత్తును 60మీటర్ల ఎత్తు వరకు తగ్గించాలని, అంపశయ్య మీద ఉన్న గోదావరిఖని పట్టణానికి అభివృద్ధి ఊపిరిలూదాలని" అన్నారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, యువ నాయకులు మొలుగూరి మహేష్, ముజాహిద్, కుమ్మరి నాగార్జున, అక్కపెల్లి చంద్రశేఖర్ ఆజాద్, మహిళా నాయకురాల్లు మడిపెల్లి దేవమ్మ, ఇరుకుల్ల లక్ష్మీ, మామిడిపల్లి రాజేశ్వరి, నూనె కనకలక్ష్మీ, బద్రి లక్ష్మీ, దండవేని రమాదేవి, గుంటి విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరమగిరి దేవస్థానం లో.. "శ్రీ కృష్ణ జన్మష్టమి వేడుకలు"



వి.ఆర్.పురం, ఆగస్టు 28 జనం రిపోర్టర్ : కృష్ణాష్టమి శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో అత్యంత వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. బుదవారం ఆలయంలోని అర్చకులు శ్రీమాన్ సౌమిత్రి నమ్మాల్ ఆచార్యలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా రామయ్యా సన్నిధిలో ఉట్లు కొట్టే మహత్తర కార్యక్రంలో గ్రామ పెద్దలు భక్తులు జనియర్ అసిస్టంట్ జే సాయిబాబు నల్లరపు సత్యనారాయణ గుండె పూడి లక్ష్మణ్ రావు ఆత్మకూరు కాంతారావు రేవు బాలరాజు కమ్మచిచ్చి చిన వెంకటేశ్వర్లు పి రాంబాబు గ్రామస్తులు వాహన కారులుపాల్గొన్నారు.

# రానున్న మార్చి నాటికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం.

-కుదప వద్ద శరవేగంగా జరుగుతున్న కృష్ణా జలాల ప్రాజెక్టు పనులు..

-ఎ.కొండూరుతో పాటు మరో మూడు మండలాలలో నీటి శాంపిళ్లను పరీక్షిస్తాం..

-అవసరమైన అన్ని ఆవాసాలకూ సురక్షిత కృష్ణా జలాలను సరఫరా చేస్తాం.

-వ్యాధి ప్రభావాన్ని తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం..

-వ్యాధి బారిన పడిన వారికి పూర్తి వైద్య సహాయం అందిస్తాం.

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన





ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,ఆగస్టు 28 జనం రిపోర్టర్ :ఎ.కొండూరు పరిసర ప్రాంతాల గ్రామాలకు సురక్షిత కృష్ణా జలాలను అందించేందుకు రూ.50 కోట్లతో వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని, రానున్న మార్చి నాటికి పూర్తి స్థాయిలో త్రాగునీటిని సరఫరా చేసి కిడ్నీ వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. ఎ. కొండూరు పరిసర ప్రాంతాలలో కిడ్నీ వ్యాధిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 50 కోట్ల రూపాయలతో రెడ్డిగూడెం మండలం కుదప వద్ద జరుగుతున్న రక్షిత త్రాగునీటి రిజర్వాయర్ నిర్మాణ పనులను, బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి. సృజన సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. రెడ్డిగూడెం మండలం కుదప గ్రామం వద్ద జరుగుతున్న రక్షిత తాగునీటి పథక నిర్మాణం పనులను పరిశీలించడంతోపాటు ఏ కొండూరు మండలంలోని డీప్లానగర్ తండాలో పర్యటించి తండావాసులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం ఏ కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను, మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి. సృజన ఎ. కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కుదప వద్ద నిర్మాణం జరుగుతున్న ఓవర్ హెడ్ రిజర్వాయర్ పనులను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన గడువుకు ముందే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓవర్ హెడ్ రిజర్వాయర్ పనులు తుది దశకు చేరుకోగా 200 కి లో మీటర్ల మేర పైపులైన్ల పనులలో ఇప్పటికే 30 కి.లో మీటర్లు పూర్తి కాగా మరో 70 కి.లో మీటర్ల పనులు చివరి దశలో ఉన్నాయని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ ఇ డి.వి. రమణ కలెక్టర్‌కు వివరించారు. సంప్ నుంచి కృష్ణా జలాలను శుద్ధి చేసి ఓవర్ హెడ్ రిజర్వాయర్‌కు పంపింగ్ చేస్తామని అక్కడ నుండి ఎ. కొండూరు మండలంలోని 38 కిడ్నీ ప్రభావిత గ్రామాలు, తండాలకు పైపులైన్లు, డిస్ట్రిబ్యూషన్ పైపులైన్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడం జరుగుతుందని వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన్నట్లు కలెక్టర్ తెలిపారు. దశాబ్ద కాలం నుండి ఎ.కొండూరు మండలోని గ్రామలతో పాటు సమీప గ్రామలలో ప్రజలు కిడ్నీ వ్యాధితో బాదపడుతున్నట్లు తెలిపారు. దీనికి కారణం ఆయా ప్రాంతాలలో భూగర్భ జలాల్లో లోహ మూలకాల శాతం ఎక్కువగా ఉండటం వలనని, నీటి పరీక్షలలో వెల్లడైనదని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు భూగర్భ జలాలను తాగడానికి ఆరోగ్యానికి హానికరమనే ఉద్దేశంతో ప్రభుత్వం సురక్షిత కృష్ణా జలాలను అందించడమే సమస్యకు శాశ్వత పరిష్కారంగా భావించి 50 కోట్ల రూపాయల నిధులతో త్రాగునీటి ప్రాజెక్టును చేపట్టడం జరిగిందన్నారు. ఎ.కొండూరు మండలంలోని 38 ఆవాసాలకు పైపు లైన్ ద్వారా రక్షిత మంచినీటిని అందించాలన్న బృహత్తర కార్యక్రమాని న రానున్న మార్చి నాటికి పూర్తి చేసి నీటిని సరఫరా చేయనున్నట్లు ఆమె తెలిపారు. అప్పటి వరకు 38 ఆవాసాల పరిధిలో 56 పాయింట్ల లో ఏర్పాటు చేసిన తాత్కాలిక సింటెక్స్ ట్యాంకుల ఏర్పాటు చేయడం జరిగిందని, ట్యాంకర్ల ద్వారా గ్రామాలకు కృష్ణా జలాలను ట్యాంకులలో నింపి ప్రజలకు అందిస్తున్నామన్నారు. ట్యాంకులలో కృష్ణాజలాలు నింపడంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి పాయింట్ వద్ద స్థానిక గ్రామస్థులతో కమిటీని ఏర్పాటు చేసి నీటి సరఫరాని పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### పరిసర మండలాల్లోనూ పరీక్షలు చేస్తాం.

ఎ.కొండూరు మండలంతో పాటు సమీప రెడ్డిగూడెం, గంపలగూడెం, తిరువూరు మండలాలోని గ్రామాల్లో కూడా భూగర్భ జలాల నమూనాలను పరీక్షించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గంపలగూడెం మండలంలోని రెండు ఆవాసాల్లో నీటిని పరీక్షించగా తాగేందుకు సురక్షితం కాదని తెలిందన్నారు. నాలుగు మండలాల పరిధిలో విస్తృతంగా పరీక్షలు నిర్వహించి, ఫలితాల ఆధారంగా ఏయే గ్రామాలకు సురక్షిత కృష్ణా జలాలను అందించాలో ఆ గ్రామాలన్నింటికీ కుళాయిల ద్వారా నీటిని అందించనున్నట్లు తెలిపారు. వచ్చే మే, జూన్ నాటికి ప్రాజెక్టు పూర్తవుతుందని, ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే సురక్షిత తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.

### కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు సమగ్ర సర్వే:

కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారిని పూర్తిస్థాయిలో గుర్తించేందుకు ఎ.కొండూరు, గంపలగూడెం, రెడ్డిగూడెం, తిరువూరు మండలాల్లో సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వ్యాధి ప్రమాదకరంగా మారకుండా అవసరమైన మందులతో పాటు వైద్య సేవల పరంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎ.కొండూరు పీహెచ్‌సీ పరిధిలో దాదాపు 216 మంది క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ)తో బాధపడుతున్నారని, వీరిలో 25 మందికి డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని వైద్య సేవలను అందించాలని వైద్య అధికారులను ఆదేశించామని కలెక్టర్ సృజన తెలిపారు. డీప్లా నగర్ తండా వాసులతో కలెక్టర్ ముఖాముఖి: ట్యాంకర్ల త్వారా సరఫరా చేస్తున్న సురక్షిత శుద్ధి చేసిన త్రాగునీటిని మాత్రమే వినియోగించాలని, అవసరమైతే కాచిచల్లార్చిన నీటిని వినియోగించుకుని ఆనారోగ్య సమస్యలు తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తండా వాసులకు సూచించారు. పర్యటనలో కలెక్టర్ వెంట తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ డీవీ రమణ, ఇన్‌చార్జ్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, డ్వామా పిడి జె. సునీత డిపివో శ్రీనివాస్ యాదవ్ కృష్ణారావు పాలెం గ్రామ సర్పంచ్ పి. నాగమల్లేశ్వరి, ఇన్‌చార్జ్ యంపిడివో శ్రీ కృష్ణ పరమాత్మ, వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు ఉన్నారు.

## వరి పొలాలను పరిశీలించిన కెవికె శాస్త్రవేత్తలు.

### రామన్నపాలెంలో రైతులకు సూచనలిస్తున్న కెవికె శాస్త్రవేత్తలు.



మొగల్తూరు, ఆగస్టు 28 జనం రిపోర్టర్ : రామన్నపాలెం పంచాయతీ అడవిపర్రులో వరి చేలను కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు బుధవారం పరిశీలించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మల్లిఖార్జునరావు, డాక్టర్ పి వినయలక్ష్మీ, పంటల యాజ మాన్య విభాగం శాస్త్రవేత్త ఏడిఏ ఇ. అనిల్ కుమార్, ఏవో రహీమ్ లు వరి పొలాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముంపుకు గురైన లోతట్టు ప్రాంతాల్లో పొలం ను ఒడి నీటిని పూర్తిగా బయటకు తోడి ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల పోటాష్, కలిపి చల్లాలని, అలాగే ఒక లీటరు నీటిలో 1 గ్రాము కార్బండిజమ్ లేదా మాంకోజెబ్ కలిపిన మిశ్రమాన్ని పిచికారీ చేయాలని సూచించారు. జింకు లోప నివారణకు లీటరు నీటికి రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర ఇన్చార్జ్ ఎ.రాజ్ గోపాల్, రైతులు యాతం పాండురంగారావు, దాసరి గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31వ తేదీన జరిగే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సభ....

### స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగరేణి అధికారులు....



రామగుండం ఆగస్టు 28 జనం రిపోర్టర్ : రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు ఈనెల 31న. వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రాక... భారీ బహిరంగ సభ ఏర్పాట్లను నగర మేయర్ బంగి అనిల్ కుమార్, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, ఆర్జీ వన్ జీఎం లలిత్ కుమార్ ,పోలీస్ కమిషనరేట్ ఏ సి పి రమేష్ లతో కలిసి గాంధీ చౌరస్తా భారీ బహిరంగ సభ సన్నాహక ఏర్పాట్లను పరిశీలించారు. ఈ యొక్క కార్యక్రమం విజయవంతానికి సింగరేణి కాలరీ సంస్థ, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని, ఈ సందర్భంగా నాయకులు అధికారులు చర్చించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నాయకులు దీటి బాలరాజు, పాత పెల్లి ఎల్లయ్య, బాల రాజ్ కుమార్, తిప్పారావు శ్రీనివాస్ ,పెద్దెల్లి ప్రకాష్ ,గట్ల రమేష్, ఉల్లంగుల రమేష్, సింగరేణి అధికారులు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి....

### ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు అన్నారు



రామగుండం ఆగస్టు 28 జనం రిపోర్టర్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. బుధవారం రామగుండం ఎన్టిపిసి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి రామగుండం మండల స్థాయి క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి చొరవతో హైదరాబాదులో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయ తలపెట్టారని అన్నారు, అంతేకాక రాష్ట్రంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడా పోటీలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారని అన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో క్రీడలను ప్రోత్సహించేందుకు మినీ స్టేడియంలను ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో షాప్ చైర్మన్ బాధ్యతలు చేపట్టి క్రీడలను ప్రోత్సహించా నని అన్నారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణిస్తూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా ఎదగాలని అన్నారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. బుధవారం జరిగిన క్రీడా పోటీలలో రామగుండం ఈస్ట్, రామగుండం వేస్ట్ జోన్ ల తోపాటు అంతర్గాం పాలకుర్తి మండలాలకు చెందిన బాల బాలికలు అండర్ 14 అండర్ 17 విభాగాలలో కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి జెడ్పీ స్కూల్ హెడ్మాస్టర్ జయరాజ్, జీడీకే బాలికల హై స్కూల్ హెడ్మాస్టర్ జింక మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ ,వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి కి బిగ్ షాక్

### రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు వైఎస్ఆర్సీపీ కి రాజీ నామ ?



రేపల్లె ఆగస్టు 28 జనం రిపోర్టర్ : రాజ్యసభ సభ్యులు మాజీ మంత్రివర్యులు మోపిదేవి వెంకట రమణారావు వైఎస్ఆర్సిపిని వీడుతున్నారని వదంతులు పట్టణంలో ఎక్కువ కారు చేస్తున్నాయి. మోపిదేవి వెంకటరమణారావు వైఎస్ఆర్సిపి లో రేపల్లె నియోజకవర్గం నుండి రెండు పర్యాయాలు ఓటమి పాలయ్యారు . రేపల్లె నియోజకవర్గం లో వైఎస్ఆర్ సీపీకి బలమైన నాయకుడు మోపిదేవి వెంకటరమణారావు ఆయన పార్టీ వీడితే వైఎస్ఆర్సీపీ క్యాడర్ చిన్న భిన్నమయ్యే పరిస్థితి ఏర్పడింది కొంతమంది ఆయన వెంట ఉండేందుకు సిద్ధపడినప్పటికీ అత్యధికలు ఆయన వెంట వెళ్లేందుకు సిద్ధంగా లేరని పట్టణంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మోపిదేవి వెంకటరమణారావు ఏ పార్టీలో చేరుతున్నారనేది గురువారం మధ్యాహ్నం కానీ పూర్తి వివరాలు వచ్చే అవకాశం ఉంది ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారని స్థానిక శాసనసభ్యులు మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలిశారని విశ్వసనీయ వర్గాల సమాచారం. మోపిదేవి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారా లేదనేది వేచి చూడవలసింది

## రాజకీయాలతీతంగా పోచమ్మ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి..

### పోచమ్మ తల్లి దేవాలయం నిర్వాహకులు మోహన్ వెల్లడి



హసన్ పర్తి మండలం ఆగస్టు 28 జనం రిపోర్టర్ : వరంగల్ పోచమ్మ మైదానం లోని ప్రాచీన పోచమ్మతల్లి దేవాలయాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధికి పాటుపడాలని నిర్వాహకులు ఆకారపు మోహన్ మీడియాకు బుధవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా పోచమ్మ బోనాలను పురస్కరించుకుని మహిళా భక్తులు 10 వేల మంది బోనాలు సమర్పించినట్లు తెలిపారు. అదే విధంగా గతంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య,తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పోచమ్మ దేవాలయ అభివృద్ధికి కృషి చేశారని అదేవిధంగా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండ సురేఖ రాజకీయాలకు అతీతంగా దేవాలయాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పోచమ్మ దేవాలయంలో ఎలాంటి రాజకీయాలకు తావు లేదని తెలిపారు. అనంతరం శ్రావణమాసం పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా వరంగల్ నగరం లోని 10 డివిజన్ల మహిళలు,ప్రజలు భక్తి శ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, ఎనగందుల బుచ్చమ్మ,ఇజ్జగిరి సత్తెమ్మ,నాగపూరి లక్ష్మణ్,ఆకారపు భాస్కర్,ఆకారపు చందర్, ఆకారపు చక్రధర్,ఆకారపు శ్రీధర్,ఆకారపు వీరయ్య, మరిపెళ్ళి రమేష్,ఆకారపు రాజమ్మ,ఆకారపు వరలక్ష్మీ, ఆకారపు శాంతక్క,ఆకారపు మంజుల,ఆకారపు యశోద,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జై భారత్ నగర్ లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిహెచ్ఎంసి అధికారులతో, తో కలిసి పరిశీలించిన కార్పొరేటర్



శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగస్టు 28 జనం రిపోర్టర్ : ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, రోడ్డును లెవెల్ చేసి వర్షపు నీరు నిలవకుండా ముందస్తు ప్రణాలికతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్లు మహదేవ్ కాలనీ వాసులు కుమార స్వామి, ప్రసాద్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు..



# పోలవరం డీఎస్పీని బుట్టాయిగూడెం ఎస్సై ని కలిసిన కూటమి నాయకులు




బుట్టాయిగూడెం ఆగస్టు 28 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కూటమి నాయకులు పోలవరం డి.ఎస్.పి. బుట్టాయిగూడెం ఎస్సై. మల్లేష్ రావని మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం, లా అండ్ ఆర్డర్ సమస్యలు,



బుట్టాయిగూడెంలో ఉన్నటువంటి సమస్యలపై దృష్టి పెట్టాలని, గంజాయి మత్తు పదార్థాలు పై దృష్టి పెట్టాలని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ బుచ్చిరాజు,జనసేన ప్రధాన కార్యదర్శి పాదం కృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు భీమేశ్వరరావు, గణేష్, వెంకటేశ్వరావు,

# పారిశుద్ధ్య నిర్వహణ పని తీరుపై నగర పాలక సంస్థ కార్యాలయంలో సమీక్ష....

-మేయర్ బంగి అనిల్ కుమార్ ....



రామగుండం ఆగస్టు 28 జనం రిపోర్టర్ : రామగుండం నగరాన్ని చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని, మేయర్ బంగి అనిల్ కుమార్ పారిశుద్ధ్య పర్యవేక్షకులకు సూచించారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పని తీరుపై బుధవారం సాయంత్రం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. సుమారు నాలుగు వందలకు పైగా సిబ్బంది , 50 ఆటో ట్రాలీ లు , ట్రాక్టర్ లతో క్షేత్ర స్థాయిలో నిత్యం శుద్ధి చేస్తున్నప్పటికీ చెత్త పేరుకుపోయిందని, తరచుగా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. క్షేత్ర స్థాయి పర్యవేక్షణలో లోపాలు ఉంటే సిబ్బంది సరిదిద్దుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించేవారిని ఇక నుండి ఉపేక్షించేది లేదని అన్నారు. ఆరు బయట , రోడ్లు , కాలువల్లో చెత్త పడ వేసే వారికి జరిమానా విధించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ , సెక్రెటరీ రాజు , సానిటరీ ఇన్స్పెక్టర్ లు , సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# శ్రీ నగరేశ్వర స్వామి ఆలయ ధ్వజ స్థంభానికి ఇత్తడి తొడుగు



వేటపాలెం, ఆగస్టు 28 జనం రిపోర్టర్ : వేటపాలెం గ్రామంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో వేంచేసి ఉన్న శ్రీ నగరేశ్వర స్వామి ఆలయ ధ్వజస్తంభానికి బుధవారం ఇత్తడి తొడుగును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రావూరి కృష్ణ బాబు ఆగమ శాస్త్ర ప్రకారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఇత్తడి తొడుగులకు ఆర్థిక సహాయం అందించిన పూర్ణ చైతన్య ధర్మపత్ని జ్యోతిక వెంకట మనస్విని చేతుల మీదగా సంప్రోక్షణ, పాలాభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వాసవి మహిళా సంఘం సభ్యులు 9 పర్యాయాల మణిదీప వర్ణన, శివ స్తోత్రములు, లలిత సహస్రనామాల పారాయణం జరిపించారు. కార్యక్రమంలో వైశ్య సంఘం అధ్యక్షులు పత్తి ముత్తుకమరన్, కార్యదర్శి శ్రీరామ్ గోవర్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ గ్రూప్ రద్దు చేసి కార్మికుల ఆమోదం మేరకు ఎన్నికలు నిర్వహించి, నూతన కమిటీ ఎన్నుకోవాలి....

నగర పాలక కమీషనర్ కు వినతి పత్రం ఇచ్చిన ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, డిహెచ్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినెష్....



రామగుండం ఆగస్టు 28 జనం రిపోర్టర్ : రిపోర్టర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న సానిటేషన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ. కమీషనర్ శ్రీకాంత్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినెష్ లు పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రెగ్యులర్ గా ఇవ్వాల్సిన కొబ్బరినూనె, సబ్బులు, టవల్స్, బెల్లం గ్లౌజులు, మాస్కులు గత మూడు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని, దీని వల్ల వారు అనేక అవస్తలు పడుతూ అనారోగ్యాలకు గురవుతున్నారని, వారికి ఇట్టి వస్తువులను ఇవ్వాలని వారు కోరారు. అదేవిధంగా దసరా పండుగ వస్తున్న సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు అడ్వాన్సు పదివేల రూపాయలు గతంలో ఇచ్చారని ఇప్పుడు కూడా యథావిధిగా ఇవ్వాలని వారు కోరారు. పారిశుద్ధ్య కార్మికుల కొరకు సొసైటీని గతంలో ఏర్పాటు చేయడం జరిగిందని, అట్టి సొసైటీ గ్రూప్ లెక్కల పై సమగ్ర విచారణ చేయాలని, సొసైటీ గ్రూపును రద్దు చేసి సభ్యులకు రావలిసిన డబ్బులు చెల్లించాలని, పాత సొసైటీ కమిటీ ని రద్దు చేసి కొత్త కమిటీని సొసైటీ సభ్యుల ఆమోదం మేరకు ఎన్నికలు నిర్వహించి ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వీర్లపల్లి లో గతంలో పని చేసిన సానిటేషన్ వర్కర్ భూమయ్య ను లక్ష్మి నగర్ కు బదిలీ చేశారని , దీని వల్ల అతను వీర్లపల్లి నుంచి గోదావరిఖని కి రవాణా సౌకర్యం సరిగా లేనందున కాలి నడకన రావడం వల్ల అతను అనేక ఇబ్బందులకు గురవుతున్నాడని, కనుక అతని ని వెంటనే వీర్లపల్లి లోనే డ్యూటీ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా కార్పోరేషన్ పరిధిలోని 50 డివిజన్లు ఉన్నప్పటికి అందులో పని చేస్తున్న పన్నెండు మంది సూపర్వైజర్ లను మార్చడం వలన పారిశుద్ధ్య పనులకు అంతరాయం కలుగుతోందని, వారిని మార్పు చేయడంతో దాని వల్ల సూపర్వైజర్ డివిజన్ల మిద అవగాహన లేకపోయేసరికి పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించక పోవడం వల్ల డివిజన్ ప్రజలు అనేక ఇబ్బందులతో పాటు అనారోగ్యాలకు గురవుతున్నారని, ఒకరిద్దరు సూపర్వైజర్ ల సౌలభ్యం కోసం మార్చడం వల్ల ఇతరులను ఇబ్బంది పెట్టడం సరైంది కాదని, ఇట్టి విషయాన్ని పరిగణలోకి తీసుకొని డివిజన్ ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒకరిద్దరు సూపర్వైజర్లు అధికార పార్టీ అండదండలతో మేమేం చేసినా నడుస్తుంది మాకు ఎవరు అడ్డు లేరు రారు మా జోలికొస్తే అధికార పార్టీ అండదండలు మాకు ఉన్నాయని బెదిరింపులకు పాల్పడుతున్నారని కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని వారు తీరు మార్చుకోకపోతే వారి పట్ల చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా పెట్రోల్ ,డీజిల్ జరుగుతున్న ఒక తగలపై సంబంధించిన అధికారిని వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి మార్చకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

# పారదర్శకతే సరైన మార్గం




యాదృచ్ఛికమే కావొచ్చుగానీ... జాతీయ స్థాయి పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు వరసపెట్టి లీక్ అవుతున్న తరుణంలోనే ట్రెయినీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేడ్కర్ ఎంపిక వ్యవహారం బద్దలై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)పై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శిగా పనిచేసి నాలుగేళ్ల క్రితం రిటైరైన ప్రీతి సుదాన్‌కు సంస్థ సారథ్యం అప్పగించారు. ఆమె యూపీఎస్సీని చక్కదిద్దుతారన్న నమ్మకం అందరిలోవుంది. సాధారణంగా ప్రశ్నపత్రాల లీక్ ఉదంతాలు చోటుచేసుకున్నప్పుడల్లా యూపీఎస్సీని అందరూ ఉదాహరణగా చూపేవారు. దాన్ని చూసి నేర్చుకోవాలని హితవు పలికేవారు. అలాగని యూపీఎస్సీపై అడపా దడపా ఆరోపణలు లేకపోలేదు. ముఖ్యంగా అంగవైకల్యం ఉన్నట్టు చూపటం, తప్పుడు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు దాఖలుచేయటం వంటి మార్గాల్లో అనర్హులు సివిల్ సర్వీసులకు ఎంపికవు తున్నారన్న ఆరోపణలు అధికం. ఫలితాల ప్రకటనలో ఎడతెగని జాప్యం సరేసరి. అయితే వీటికిసంతృప్తికరమైన సంజాయిషీలు రాలేదు. పరీక్ష నిర్వహణ మాటెలావున్నా ధ్రువీకరణ పత్రాల తనిఖీకి ఆ సంస్థ పకడ్బందీ విధానాలు పాటించడం లేదన్న విమర్శలున్నాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఏదో క్రమంలో పొరపాట్లు చోటుచేసుకునే ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది. వెనువెంటనే ఆరా తీసి సరిదిద్దుకుంటే అవి పునరావృతమయ్యే అవకాశాలు ఉండవు. విమర్శలు, ఆరోపణలు వచ్చిన ప్రతిసారీ తక్షణం స్పందించే లక్షణం ఉండాలంటే జవాబుదారీతనం, పారదర్శకత తప్పని సరి. అవి లోపించాయన్నదే యూపీఎస్సీపై ప్రధాన ఫిర్యాదు. ఒకపక్క అభ్యర్థులకు నైతిక విలువల గురించి ప్రశ్నపత్రం ఇస్తూ అలాంటి విలువలు సంస్థలో కిందినుంచి పైవరకూ ఉండటంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని గుర్తించకపోతే అంతిమంగా న ష్టం కలిగేది సంస్థకే. పూజ గురించిన వివాదాలు సామాజిక మాధ్యమాల్లో బయటికొచ్చాక ఇప్పటికే సర్వీసులో చేరిన కొందరిపై ఆరోపణలు వెల్లు వెత్తాయి. కాళ్లకు సంబంధించి అంగ వైకల్యం ఉన్నట్టు చూపి ఉద్యోగం పొందారంటూ ఒక అధికారి వీడియో బయటికొచ్చింది. అందులో ఆయన నిక్షేపంగా ఉండటమేగాక సైక్లింగ్, రన్నింగ్ చేస్తున్నట్టు కనబడుతోంది. ఆయన నిజంగానే అలాంటి తప్పుడు పత్రంతో చేరారా లేక ఆ అధికారిపై బురద జల్లారా అనేది తెలియదు. తక్షణం స్పందించే విధానం రూపొందించుకుంటే తప్పుడు ఆరోపణలు చేసినవారిపై చర్య తీసుకునే వీలుంటుంది. లేదా సంబంధిత అధికారినుంచి సంజాయిషీ కోరే అవ కాశం ఉంటుంది. రెండూ లేకపోతే ఎవరికి తోచినవిధంగా వారు అనుకునే పరిస్థితి ఏర్పడుతుంది. యూపీఎస్సీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న మనోజ్ సోనీ రాజీనామా ఉదంతంలో కూడా సక్రమంగా వ్యవహరించలేదు. నిరుడు మే 16న చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సోనీ అయిదేళ్ల కాల వ్యవధికి చాలా చాలా ముందే ఎందుకు తప్పుకున్నారు? చూసేవారికి స్పష్టంగా పూజ ఎంపిక వ్యవహారం తక్షణ కారణంగా కనబడుతుంది. కానీ ఆ సంస్థ అదేం కాదంటోంది. 'వ్యక్తిగత కార ణాలే' అని సంజాయిషీ ఇస్తోంది. అటు కేంద్రం సైతం ఏమీ మాట్లాడదు. దీనివల్ల ప్రజల్లో అనుమా నాలు తలెత్తితే... మొత్తంగా అది సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయదా? అభ్యర్థులు తాము బాగా రాసినా అక్కడేదో జరిగిందన్న అపోహలుపడే పరిస్థితి తలెత్తదా అసలు ఇలాంటివి జరుగుతున్నాయన్న నమ్మకాలు బలపడితే అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకూ, ఆ తర్వాత ఇంటర్వ్యూలకూ హాజరు కాగలరా? నూతన సారథి ఈ అంశాలపై ఆలోచన చేయాలి. పూజ ఉదంతంలో కోల్పోయిన విశ్వసనీయతను పెంపొందించుకోవటానికి ఏమేం చర్యలు అవసరమన్న పరిశీలన చేయాలి. అభ్యర్థుల మదింపు విషయంలో అనుసరించే విధానాల గురించి... ముఖ్యంగా వారి జవాబుపత్రాల దిద్దుబాటుకూ, ఆ తర్వాత జరిగే ఇంటర్వ్యూలో అభ్యర్థులిచ్చే జవాబుల ద్వారా వారి శక్తియుక్తు లనూ, సామర్థ్యాన్ని నిర్ధారించే పద్ధతులకూ ఎలాంటి ప్రమాణాలు పాటిస్తారో తెలపాలి. చదువుల్లో, సమస్యలను విశ్లేషించే సామర్థ్యంలో మెరికల్లా ఉండటం, సమాజంలో అపరిష్కృతంగా మిగిలిపోతున్న అంశాల విషయంలో ఏదో ఒకటి చేయాలన్న తపన, తాపత్రయంఉండటం, నాయకత్వ లక్షణాలు ప్రదర్శించటం సివిల్ సర్వీసుల అభ్యర్థులకు అవసరమని చాలా మంది చెబుతారు. నిజానికి ఈ సర్వీసుల్లో పనిచేసేవారి జీతభత్యాలకు అనేక రెట్లు అధికంగా సాఫ్ట్‌వేర్ రంగంలో లేదా వ్యాపారాల్లో మునిగితేలేవారు సంపాదిస్తారు. అందుకే ఎంతో అంకిత భావం ఉండేవారు మాత్రమే ఇటువైపు వస్తారు. కానీ అలాంటివారికి యూపీఎస్సీ ధోరణి నిరాశ కలిగించదా నీతిగా, నిజాయితీగా పాలించటం చేతకాని పాలకుల ఏలుబడిలో పనిచేయాల్సి వచ్చి నప్పుడు సర్వీసులో కొత్తగా చేరిన యువ అధికారులు ఎంతో నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారు. అసలు యూపీఎస్సీయే నిర్లక్ష్యం లోనికో, నిర్లిప్తత లోనికో జారుకుంటే ఎవరిని నిందించాలి? పూజా ఖేడ్కర్‌కు సంబంధించి ఇంకా దోష నిర్ధారణ జరగలేదు. ప్రస్తుతం ఆమె కేవలం నిందితురాలు మాత్రమే. పునః శిక్షణకు రావాలన్న సూచనను బేఖాతరు చేయటంతో ఇప్పటికే యూపీఎస్సీ ఆమె ఎంపికను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. మరోపక్క పోలీసులూ, యూపీఎస్సీ నియమించిన కమిటీ ఆమె సమర్పించిన ధ్రువీకరణ పత్రాలపై ఆరా తీస్తున్నారు. ఆమె ముందస్తు బెయిల్ దరఖాస్తును న్యాయస్థానం తిరస్కరించింది. ఈ పరిణామంతో ఆమె దుబాయ్‌కి పరారీ అయ్యారన్న కథనాలు కూడా మీడియాలో చక్కర్లు కొట్టాయి. ఈ ఉదంతంలోనైనా జరిగిందేమిటో వివరిస్తే, ఇది పునరావృతం కాకుండా తీసుకున్న చర్యలేమిటో చెబితే యూపీఎస్సీపై విశ్వసనీయత పెరుగుతుంది. దాని ప్రతిష్ఠ నిలబడుతుంది.

# ఘనంగ వికలాంగుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవం..

## పోరాటాల ద్వారానే పెన్షన్ల పెంపు

నార్పల ఆగస్టు 28 జనం రిపోర్టర్ : సింగనమల, బి కే ఎస్ ముఖ్యఅతిథిగ విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న సామ్రాట్ మధు 2007 ఆగస్టు 28న విశాఖపట్నం నందు మందకృష్ణ మాదిగ , ఆధ్వర్యంలో వీహెచ్పీఎస్ కమిటీని స్థాపించడం జరిగిందని ఆనాడు ఎన్నో ప్రభుత్వాలు మారిన వికలాంగుల జీవితాలు మాత్రం మారలేదని వికలాంగుల పెన్షన్ 75 రూపాయలు మాత్రమే ఇచ్చే వారిని ఇళ్లలో కూడ వికలాంగుల పట్ల చిన్నచూపు ఉండేదని సమాజములో వికలాంగుల పట్ల ఏమాత్రం గౌరవం ఉండేది కాదని ఇలాంటి వాటిని గుర్తించిన మందకృష్ణ మాదిగ , ఆనాడు వీహెచ్పీఎస్ అనే ఒక కమిటీని స్థాపించి వికలాంగులకు ఆత్మగౌరవం కోసం వికలాంగులకు గుర్తింపు తీసుకురావడానికి దాదాపుగ వికలాంగుల కోసం నాలుగు నెలలు పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రతి నియోజకవర్గంలో ప్రతి మండలంలో అన్ని జిల్లాలను తిరిగి వికలాంగులకున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వానికి సమాజానికి తెలిపే విధంగ ఎన్నో ఆందోళనలు నిరసన కార్యక్రమాలు చలో హైదరాబాద్కు లక్షలాదిగ తరలివచ్చే విధంగ ఎన్నో ఆందోళన కార్యక్రమాలు చేయడంతోనే నేడు వికలాంగులకు పెన్షన్ 6000 10000 15000 తీసుకునే దానికి కారణమైందన్నారు వికలాంగుల పట్ల సమాజంలో తమ సొంత కుటుంబాల్లో కూడ చాల చిన్నచూపు ఉండేదని అటువంటి చిన్నచూపు కూడ తొలిగిపోయే విధంగ ఈభారత దేశంలో గుర్తింపు తెచ్చిన ఏకైక వ్యక్తి కృష్ణమాదిగ , అని విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న అన్నారు మందకృష్ణ మాదిగ వికలాంగుల కొరకు ఎన్నో ధర్నాలు రాస్తారోకోలు ఉద్యమాలు చేయడం వలనే నేడు వికలాంగుల పెన్షన్ తో పాటు బ్యాక్లాగ్ పోస్టులు ట్రై సైకిల్లు అంథోదయ కార్డులు ఇల్లు ఇల్లు స్థలాలు లాప్టాప్ లు మ్యారేజ్ ఇన్సెంటివ్ మోట్రైస్ వెహికల్స్ ఎన్ హెచ్ ఎఫ్ డి సి లోన్లను తదితర వాటిని సాధించుకోవడం జరిగిందని భవిష్యత్తులో



ఇలాంటివి మరిన్ని సాధించుకోవడానికి ప్రతి ఒక్క వికలాంగులు కూడ ఉద్యమాలకు సిద్ధమై ఉండాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న వికలాంగులకు పిలుపునిచ్చారు విహెచ్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగ కేక్ కట్ చేసి ఘనంగ సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈకార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సామ్రాట్ మధు ఎంఆర్పిఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి విహెచ్పీఎస్ మహిళ అధ్యక్షురాలు జయమ్మ విహెచ్పిఎస్ నాయకురాలు వరాలమ్మ హుస్సేన్ విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు జానకి రాముడు స్వరప్పా వీహెచ్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూర్ రంగనాథ్ నగర అధ్యక్షులు నాగరాజు కార్యదర్శి శ్రీనివాసులు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన, కార్యదర్శి రేగులకుంట రామాంజనేయులు ఎమ్మెస్పీ నాయకులు శ్రీరాములు నాగరాజు ఈశ్వరయ్య బుక్కరాయసముద్రం మండల అధ్యక్షులు నాగరాజు మండల ఉపాధ్యక్షులు వెంటాపురం మారుతి ఎంఎస్పి అధ్యక్షుడు శ్రీరాములు నార్పల అధ్యక్షుడు పుల్లప్ప కొత్తపల్లి రవి పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంతు మరియు మండల అధ్యక్షుడు కోమాటి బండారు కాశన్న పాల్గొన్నారు

# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా వలివేటి పండు టీం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు



ఆగస్టు 28 జనం రిపోర్టర్ : నూజివీడు ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా జనసేన లైఫ్ సేవర్స్ నూజివీడు వలివేటి పండు టీం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం నూజివీడు పట్టణంలో రాజీవ్ సర్కిల్ వద్ద ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో నూజివీడు నియోజకవర్గ సమన్వయకర్త బర్మా ఫణి బాబు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది అనంతరం బర్మా ఫణి బాబు మాట్లాడుతూ సేవ కార్యక్రమాల చేయడంతో జన సైనికులు,మెగా అభిమానులు ముందు వరుసలో ఉంటారని దానికి నిదర్శనమే తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈరోజు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా సేవ కార్యక్రమాలతో నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు జనసేన నాయకులు పాశం నాగబాబు,తోట వెంకట్రావు,బొబ్బిలి శ్రీకాంత్, దిలీప్ ,ఇమ్రాన్,బజారు దుర్గా ప్రసాద్,కడియం సత్యనారాయణ,బల్ల వీరాస్వామి, గురిజాల అమర్నాథ్,బాబ్జీ,ఉదయ్ కిరణ్ ,వినయ్, జనసేన వీరమహిళా నాయకులు నీట్ల ఉమామహేశ్వరి, జక్కుల లక్ష్మీ, టీడీపి మహిళ నాయకులు రాధరాణి పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# కాంగ్రెస్, బీజేపీవీ కుమ్మక్కు రాజకీయాలు

-కావాలని బురద జల్లే ప్రయత్నాలు

-ఆలస్యమైనా చివరికి న్యాయం గెలిచింది..



శేరిలింగంపల్లి మండల్, ఆగస్టు 28 జనం రిపోర్టర్ : భారాస ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ%ు% లిక్కర్ కేసులో బెయిల్ పొందిన తర్వాత హైదరాబాద్‌కు రావడంపై ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా ఢిల్లీ లోనే ఉన్న రవీందర్ ఎమ్మెల్సీ కవితను హస్తినాలోని భారాస పార్టీ కార్యాలయంలో కలిసి శు భాకాంక్షలు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ పార్టీ కుట్రలతో ఎమ్మెల్సీ కవితను అన్యాయంగా అరెస్ట్ చేసిందన్నారు. న్యాయం గెలిచిందన్నారు. సుప్రీం కోర్టు ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని తెలిపారు. రాజకీయ కుట్రలతో బీజేపీ పార్టీ, కాంగ్రెస్ పార్టీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయన్నారు. కావాలని బురద జల్లే ప్రయత్నాలను రెండు పార్టీలు చేస్తున్నాయని ఆరోపించారు. కర్నాటకలోని స్కామ్ పై తెలంగాణ బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఆ స్కామ్‌లో తెలంగాణలోని కాంగ్రెస్ నేతలు ఉన్నట్లుగా ఆధారాలు ఉన్నా.. ఎలాంటి విచారణను ఎందుకు కోరడం లేదని నిలదీశారు. ఇక్కడే ఎవరు, ఎవరితో కుమ్మక్కైనారో స్పష్టంగా తెలుస్తుందని చెప్పారు. కాంగ్రెస్ నేతలను కాపాడుతుంది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఐదు నెలలు అయినా ఎందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ స్కామ్ మీద నోరు మెదపలేదని ప్రశ్నించారు. కేవలం ఎమ్మెల్సీ కవితపై అక్కసుతో ఏది పడితే అది మాట్లాడుతున్నారన్నారు. న్యాయ వ్యవస్థపై ఉన్న నమ్మకంతో భారాస పోరాడిందని వెల్లడించారు. ఆలస్యమైనా చివరకు న్యాయం గెలిచిందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో భారాస పార్టీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలపై పోరాటం చేయనుందని రవీందర్ యాదవ్ వెల్లడించారు. ఎమ్మెల్సీ కవిత, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ఢిల్లీ నుంచి హైదరాబాద్ ఒకే ఫ్లైట్ లో కలిసి వచ్చారు. ఎయిర్ పోర్టులో ఎమ్మెల్సీ కవితకు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు..

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com